# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 24, జులై 2023 | 16 పేజీలు






16వ పేజీలో...

## ఖమ్మం లకారంలో మరో అద్భుతం

-వర్షపు నీరు, మురుగుకు శాశ్వత పరిష్కారం

-మంత్రి పువ్వాడ ప్రత్యేక చొరవతో రూ.10కోట్లు మంజూరు



'కారు'ని సక్రమంగా నడిపేవారేరి..?

ప్రస్తుటమౌతున్న నాయకత్వలేమి..?

అధికారపార్టీలో ఎక్కడచూసినా అసంతృప్తి

గెలుపు బాధ్యతను భుజాన మోసేవారేరి..?

'జిల్లాబాస్' లక్ష్యంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్

భద్రాద్రి జిల్లాలో బిఆర్ఎస్‌కు భరోసా ఏది?

గులాబీ గూటిని విచ్చిన్నం చేసే పనిలో పొంగులేటి

# సరైనోడేడీ?

## సారధ్య బాధ్యతల్లో సమర్థుల లేమి..?

జిల్లావ్యాప్తంగా పార్టీని సమర్థవంతంగా నడిపే నాయకత్వం లేకపోవడంతో అధికారపార్టీలో ఓ రకమైన అసంతృప్తి నెలకొంది. ఓ వైపు ప్రతిపక్షం ఉన్న బలాన్ని రెట్టింపు చేసుకునే పనిలోఉంటే కారు పార్టీ సోషల్ మీడియాలో సొల్లు కబుర్లతోనే కాలం వెళ్లదీస్తోందనే ఆరోపణ ఆ పార్టీలోని నిజమైన కార్యకర్తల నుండి వస్తున్న పరిస్థితి. వాస్తవిక పరిస్థితులకు విరుద్ధంగా సోషల్‌మీడియా వేదికగా 'కారు' నేతలు కూస్తున్న కాకమ్మకూతలు పార్టీకి చేటుతెచ్చేలా ఉన్నాయనే అభిప్రాయాలు కార్యకర్తలో నెలకొన్నాయి. ప్రతిపక్షాన్ని నిలువరించే ప్రణాళికాబద్ధమైన వ్యూహరచనచేసే సమర్థవంతమైన నాయకత్వం జిల్లాలో లేకపోవడం అధికారపార్టీకి ఓ రకంగా శాపమనే చెప్పాలి.

ప్రభాతవార్త, భద్రాద్రికొత్తగూడెం క్రైంబ్యూరో:

2లో...





-ఊపిరి పీల్చుకుంటున్న ముంపు ప్రాంత ప్రజలు

-అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలంటున్న జిల్లా కలెక్టర్

## తగ్గుముఖం పట్టిన..

# గోదావరి

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం వద్ద ఆదివారం ఉదయం మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ఉధృతంగా ప్రవహించిన గోదారమ్మ క్రమక్రమంగా తగ్గుముఖం పట్టింది. రాత్రి 8 గంటలకు 42.4 అడుగుల ఎత్తుకు చేరుకుంది. ఉదయం 7 గంటలకు 43.40 అడుగుల ఎత్తులో 9,51,120 క్యూసెక్కుల నీటి ప్రవాహంతో ప్రవహించిన గోదావరి ఉదయం 8 గంటలకు 43.50 అడుగులకు చేరుకుని 9,55,828 చేరుకుని ప్రవహించింది.

2లో...





అధినేత టేబుల్‌పై ఇంటిలిజెన్సీ నివేదిక

మొదట గెలిచే సీటు ఇదేనట

అనుకూలతలు-ప్రతికూలతలు బేరీజు వేయాలంటున్న శ్రేణులు

2లో..

# మెచ్చాకు.. మెరిట్ మార్కులు?

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల కాక రాజుకుంటున్నది. జూలై వెళిపోతే ఇంకెంత.., మధ్యలో కేవలం నాల్గు నెల్లే. దీంతో ప్రధాన రాజకీయ పార్టీల్లో సమరోత్సాహం ఉరకలేస్తున్నది. అశ్వారావుపేట అసెంబ్లీ సిగ్మెంట్‌లో ముఖ్యంగా అధికార బిఆర్ఎస్-ప్రతిపక్ష కాంగ్రెస్ ల మధ్యన పోరు క్రమేపీ పుంజుకుంటున్నది. పొంటులేటి ఎంట్రీతో ఇంక చెప్పక్కర్లేదు. ఈరెండు శ్రేణుల మధ్యన నువ్వానేనా అనే స్థాయిలో బలప్రదర్శనలు-ఆరోపణలు-ప్రత్యారోపణలు-మిన్నంటుతున్నాయి. ఇదిలా ఉంటే అధికార బిఆర్ఎస్ మాత్రం గెలుపు విషయంలో చాలాధీమాగా ఉన్నది. అమాటకొస్తే జిల్లాలో గ్యారంటీగా గెలిచే మొదటి సీటు ఇదేనంటూ ఏకంగా కెసిఆర్ వద్ద ఇంటిలిజెన్సీ నివేదికలే ఉన్నాయంటున్నారు. ఆ పార్టీలోని కొందరు విశ్వసనీయ నాయకులు ప్రభాతవార్త వద్ద ఈ విషయాన్ని చెప్పడం జరిగింది.

### మెచ్చాకు మెరిట్ మార్కులు ఇందుకేనట :

తానొవ్వక-ఇతరుల నొప్పించక అజాతశత్రువనే పేరున్న కారణంగా

## నేడు గ్రీవెన్స్‌డే..

### అధికారులు సకాలంలో హాజరుకావాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక అల ←

8లో...

16లో...

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఏఎస్పీ పరితోష్ పంకజ్



## మత్స్యకారులు సహకరించాలి

- చేపల వేట నిషేధం

-లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన డిఎస్పీ

8లో...




# సరైనోడేడి...?

### (మొదటి పేజీ తరువాయి..)

'జిల్లాబాస్' ఓటమినే లక్ష్యంగా చేసుకుంటూ జిల్లాలో నూటికినూరు శాతం విజయాలు నమోదుచేసుకోవాలనే లక్ష్యంతో ప్రతిపక్ష కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న వ్యూహాలకు అనుగుణంగా పావులు కదిపే సమర్ధత అధికారపార్టీలో కొరవడిందనే అభిప్రాయాలు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా బిఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొన్న నేపథ్యంలో జిల్లాకు ఓ సరైనబాస్ కావాలనే వాదన సైతం వెలుగుచూసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీకి జిల్లా అధ్యక్షునిగా పినపాక శాసనసభ్యులు,ప్రభుత్వచీఫ్‌విప్ రేగాకాంతారావు ఉన్నప్పటికీ జిల్లాలోనెలకొన్న రాజకీయ పరిస్ధితుల నేపథ్యంలో ఆయన జిల్లాను పార్టీపరంగా శాశించే అవకాశలేకుండా పోయిందనే చెప్పాలి.ఎన్నికలు ఎప్పుడు జరిగినా జిల్లాలో ప్రత్యేకించి పినపాక నియోజకవర్గంలో అధికారపార్టీని ఖచ్చితంగా ఓడించాలనే ఓ ప్రణాళిగా బద్దమైన ఎత్తుగడలతో ప్రతిపక్షం పావులు కదుపుతున్న నేపథ్యంలో ఆనియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహిస్తున్న రేగా సొంతప్రాంతంలో తాను ఓటమిని చవిచూడకూడదనే అంశపైనే ఎక్కువగా దృష్టిపెట్టే పరిస్ధితులు ఉత్పన్నమైయ్యాయి.దీంతో రాబోయే ఎన్నికల్లో ఆయన జిల్లావ్యాప్తంగా సమర్ధవంతమైన భాద్యతలను నిర్వర్తించే అవకాశాలు ఉండవనేది రేగా అభిమానులకు నచ్చకపోయినా ఇది వాస్తవిక పరిస్ధితి

గత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నుండి గెలిచిన కాంతారావు రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా అధికారపార్టీలోకి వెల్లడం ఆయనవ్యక్తిగత ఎజెండా అయినప్పట్టికీ గెలిచాక కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పార్టీకార్యాలయంవిషయంలో చేసిన వివాదం రేగాకు చెడ్డపేరు తెచ్చిందనే చెప్పాలి.అధికారంలో ఉన్నానే పేరుతో రేగా వ్యవహరించినతీరుపై కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు ఇన్నాళ్ళు ఆయన ఓటమి జపాన్నే జపిస్తూ వస్తున్నారు.దీనికితోడు నియోజక వర్గంలోని పాయం వర్గంసైతం ఆయనకు పూర్తిస్ధాయి వ్యతిరేకతతో ఉన్నారు.కార్యాలయం వ్యవహారంలో కాంతారావు వ్యవహరించితీరుపై పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సైతం తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారు.ఈ సారి ఎన్నికల్లో రేగాను ఖచ్చితంగా ఓడించేలా ఆయన ముందునుండే ఓ ప్రణాళిక రచించి అందుకు అనుగుణంగా చాపక్రిందనీరులా పావులు కదుపుతూ వస్తున్నారట. రాజకీయంగా కాంతారావును కడుపులో పెట్టుకొని చూసుకున్న కాంగ్రెస్‌పార్టీని అధికారం ఉందనే నెపంతో బలమైన పదవి వరిస్తోందనే ఆశతో హస్తంపార్టీపట్ల అనైతికంగా వ్యవహరించిన ఆయనకు రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా బుద్దిచెప్పాలనే సంకల్పంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆదిశగా చేస్తున్న ప్రయత్నాల నేపథ్యంలో అగ్నికి ఆజ్యంపోసినట్లుగా ఆపార్టీలోకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరిక ఎక్కడలేని బరోసాను తెచ్చిందనే చెప్పాలి.ఉమ్మడి ఖమ్మంజిల్లాలో జననేతగా ఉన్న శ్రీనివాసరెడ్డితతో ఆయన బిఆర్ఎస్‌లో ఉండగానే రేగా పేచీపెట్టుకున్నారు.పినపాక నియోజకవర్గంలో పొంగులేటి పర్యటనలు అడ్డుకునే క్రమంలో విచక్షణారహితంగా వ్యవహరించారనే భావన శ్రీనివాసరెడ్డి అభిమానుల్లో సైతం బలంగా నెలకొంది.దీంతో నియోజకవర్గంలో శ్రీనివాసరెడ్డి అభిమానులతోపాటు ఓబలమైన సామాజిక వర్గంసైతం కాంతారావు చర్యలను జీర్ణించుకోలేని పరిస్ధితుల్లో వారు సైతం రేగా ఓటమి మంత్రాన్ని పఠిస్తూ రాబోయే ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు.ఇలా పినపాక నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంఎల్ఏ ఓటమిని కోరుకునేవారంతా ముప్పేటదాడికి దిగేందుకు ఓవైపు ప్రణాళికాబద్ధంగా వ్యూహాలు రచిస్తుండగా ఎంఎల్ఏ చుట్టూ ఉన్న కోటరీలో కొందరు ఇప్పటికే ఆయన ఓటమిని కోరుకునే బృందంతో రహస్యంగా జతగట్టి ఇక్కడి వ్యవహారాలన్నీ పూసగుచ్చినట్లు ప్రత్యర్ధులకు వివరిస్తున్నారనే అనుమానం సైతం రేగా వీరాభిమానులు వ్యక్తపరుస్తూఉన్నారు.ఇంటిదొంగలను ఈశ్వరుడైనా పట్టలేడనే నానుడి నేపథ్యంలో కాంతారావు పక్కలో బల్లాలను కనిపెట్టకపోతే జిల్లా వ్యాప్తంగా అధికారపార్టీ ఎన్నికల ఎత్తుగడలు సైతం ప్రత్యర్ధులకు ఎప్పటికప్పుడు అందేఅవకాశాలు ఉంటాయి.దీనికి తోడు రేగాకాంతారావు బిఆర్ఎస్‌లో చేరిన తర్వాత ఆయన కోటరీ అడ్డదారి వ్యవహారాలు కూడా బాగాపెరిగాయనే అభిప్రాయాల నేపథ్యంలో బిఆర్ఎస్‌పై వ్యతిరేకప్రచారం బాగానే జరుగుతోంది.ప్రభుత్వపరంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించి కోట్లాది రూపాయిల పనులు పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా జరిగాయనే వాదన రేగా నేతృత్వంలోని సోషల్‌మీడియా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నా అందుకు దీటుగా ఆయన వర్గీయులదందాలు సైతం ప్రచారంకావడంతో అధికారపార్టీకి ఇబ్బందిగానే ఉంది.ఇసుకమాపియాతో స్నేహాలు, భూదందాలు, ప్రభుత్వ అధికారుల పట్ల దురుసుప్రవర్తన, అధికారదర్పం ప్రదర్శిస్తున్న తీరు సైతం నియోజకవర్గంలో పార్టీకి మైనస్‌గానే చెప్పుకోవాలి. ఇలా అనేక అడ్డంకుల నడుమ సొంతనియోజకవర్గాన్ని ఎలాగైనా కాపాడుకోవాల్సిన పరిస్ధితులుఉన్న క్రమంలో,క్రమక్రమంగా మారుతున్న రాజకీయపరిణామాలు,టెన్షన్ల నేపథ్యంలో గురుతరమైన జిల్లా భాద్యతలను సమర్ధవంతంగా రేగా నిర్వర్తించే అవకాశం ఉండదనే భావనే ప్రస్తుతం బిఆర్‌పార్టీలో బలంగానే ఉన్నా బయటకు చెప్పలేని దుస్ధితి.రేగా కోటరీలోనే గోడమీదపిల్లులు,అవకాశవాదులు,ఆయన ప్రత్యర్ధులతో చేతులకలినవారు, ఇంటిదొంగలు, పక్కలోబల్లాలు ఉన్న నేపథ్యంలో ఆయన జిల్లాసారధిగా ఎన్నికల్లో చేసే వ్యూహారచనలు ప్రతిపక్షాలకి ప్రత్యర్ధులకు వేగంగా చేరేఅవకాశాలు ఉన్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పార్టీకి అదితీరని నష్టమనే అభిప్రాయాలుసైతం వ్యక్తమౌతున్నాయి.

#### సొంతింట్లో ఎన్నోకుంపట్లు:

అధికారపార్టీకి సంబందించి జిల్లాలో ఇతరనియోజకవర్గాల్లో సైతం పెద్దంగా ఆశాజనకమైన పరిస్ధితులులేవనే చెప్పాలి.సిట్టింగ్‌లకు సీటిస్తే ఖచ్చితంగా ఓడించాలనే తలంపుతో అటు ప్రజలు ఇటు ప్రత్యర్ధులు కాసుకుకూర్చున పరిస్ధితి ఉంది.మిగతా నియోజక వర్గాల్లోసైతం కొడుకుల రూపంలో వచ్చిన తలంపులు,కుటుంబసభ్యుల పరంగా చేసిన దందాలు భూకబ్జాలు మాఫియా పోకడలు ఇప్పటికే అధికారపార్టీపై వ్యతిరేకతను తెచ్చిపెట్టాయి.పార్టీని క్రియాశీలకంగా ముందుకుతీసుకెళ్ళాలనే తలంపు ఉన్న ఎంఎల్‌ఏలు పెద్దగా లేకపోవడంతో బిఆర్ఎస్‌కు రాబోయే ఎన్నికలు కత్తిమీదసామె అనేదివాస్తవిక పరిస్ధితి.మరి ఇలాంటి దుస్ధితుల నేపథ్యంలో జిల్లాలో పార్టీని గాడిలో పెట్టాలంటే నిక్కచ్చిగా సారధ్య భాద్యతలు నిర్వర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రస్తుతం జిల్లా అధ్యక్షునిగా ఉన్న రేగా కాంతారావు ఆదిశగా పావులు కదిపే ప్రయత్నాలు చేస్తారా..లేదంటే ఓ సమర్ధవంతమైన బాస్‌ని జిల్లాకు అధిష్ఠానం అందిస్తుందా..? అనే ప్రశ్నలకు సంబందించిన సమాదానం కోసం వేచిచూడాల్సిందే.

---

# మెచ్చాకు మెరిట్ మార్కులు ?

### (మొదటి పేజీ తరువాయి..)

అన్నివర్గాల్లో ప్రస్తుత ఎంఎల్ఎ మెచ్చా.నాగేశ్వరరావుకు గౌరవప్రదమైన స్థానం ఉన్నదంటూ ఇంటిలిజెన్సీ చాలా మంచి మార్కులిచ్చిందనేది ఆ సమాచార సారాంశం. దీంతోపాటు ప్రభుత్వ పధకాలను ముఖ్యంగా కల్యాణలక్ష్మి, రహదారులు, సిఎం రిలీఫ్ చెక్కులు, నియోజకవర్గంలోని కొన్ని ప్రధాన ప్రాంతాల్లో పట్టణీకరణ, దమ్మపేటలో కోర్టు మంజూరు, అశ్వారావుపేటలో రవాణాశాఖ కౌంటర్, తదితర అభివృద్ధి అంశాల్లో ఆయన చిత్తశుద్ధితో శ్రమిస్తున్నట్లు నివేదికలు తేల్చిచెప్పాయట. అందుకని మెచ్చా విజయం నల్లేరుపైనడకేనంటున్నాయట అవి. ఇందులోని అంశాలన్నీ వాస్తవాలే. అధికారం ద్వారా ఆయన ఎవరినీ ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవనేది నిర్వివాదాంశం. అయితే కేవలం ఇవే అంశాల ప్రాతిపదికన రానున్న ఎన్నికల్లో ఆయన రెండవసారి విజయం సాధించడం అంత తేలిక కాదని కూడా అదే పార్టీలోని అనేకమంది విశ్లేషిస్తున్నారు.

#### అనుకూలతలతో పాటు ప్రతికూలతలు కూడా :

మెచ్చా నాగేశ్వరరావు విషయంలో మొదటిగా చెప్పుకోవాల్సిందేమంటే.,2018లో ఆయన తెలుగుదేశం-కాంగ్రెస్ పార్టీల ఉమ్మడి అబ్యర్ధిగా విజయం సాధించారు. ఆ తరువాత అనేక అనివార్య పరిస్థితులు ఆయన్ను బిఆర్ఎస్ లోకి పంపాయి. ఈక్రమంలో తెలుగుదేశంలోని చాలామంది ద్వితీయ తృతీయ శ్రేణి లీడర్లు ఆయనతోపాటు ఇమడలేకపోయారు. టిడిపిలోనే ఉండిపోయారు. ఏదైతే ఆయన విజయానికి అహోరాత్రులూ శ్రమించారో వీరు అనేకమంది ఆయనకు దూరమైపోయారు. ఇక కాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితికూడా ఇంతే. మా ఓట్లతో గెలిచి కనీసం మమ్మల్ని ఏనాడూ పట్టించుకోలేదంటూ వారూ అగ్రహంతోనే ఉన్నారు. ఎంఎల్ఎ కావాలని వీరందరినీ ఇలా దూరం పెట్టారా అంటే అదీ కాకపోవచ్చు. ఇలాంటి రాజకీయ మార్పులు చేర్పుల్లో చాలా మనస్తత్వాలు పరిస్థితులతో రాజీ పడవనేది మనకు తెలియందేంకాదు. అందువల్ల మెచ్చా నాగేశ్వరరావు వీరందరినీ సమన్వయపరిచారా లేదా అధికారం చేతికొచ్చాక వదిలేశారా అంటే దీనికి మనవద్ద సమాధానం ఉండదు. కానీ ఈ రెండు పార్టీల క్యాడర్ మాత్రం మానసికంగా గాయపడి ఉన్నది. దీన్ని అధికార బిఆర్ఎస్ ముందుగా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఇక పోతే రెండో విషయం. అదేమంటే "ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయంటూ" బిఆర్ఎస్ ధీమా వ్యక్తం చేస్తున్నది. ఇందులో వీళ్ళు చెప్పుకుంటున్న మొదటి అంశం "రైతు బంధు". ఇక్కడే ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. 2018 ఎన్నికలప్పుడు కూడా ఈ పథకం ఉన్నది. అయినా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అశ్వారావుపేటతో పాటు తత్తిమా 8 నియోజకవర్గాల్లోనూ బిఆర్ఎస్ విజయం సాధించలేదు. పైగా ధరణిలో నమోదై ఉన్న చాలామంది రైతులు వారి పొలాలను కవుళ్ళకు ఇచ్చేశారు. కవులుదారులకు ఎలాంటి ఆర్థిక సాయం లేదు. కేవలం పాస్‌పుస్తకాల్లో ఉన్న వారికి ప్రయోజనం చేకూర్చినంత మాత్రాన ఈ జిల్లాల్లో ఫలితం ఎలా ఉన్నదో రెండో సారి చెప్పక్కర్లేదు. అంతే కాదు రైతుబంధు తీసుకున్నవారంతా ఒకే పార్టీసానుభూతిపరులుగా ఉండరనే విషయాన్ని కూడా ఆలోచించాలి. ఆ తరువాత దళితబంధు, బిసి సాయం, ఖాళీజాగాలకు రూ.3లక్షల చేయూత, ఇలాంటివాటిమీద చాలా ఆశలు పెట్టుకున్నారు. ఒక గ్రామంలో 100మంది దళితులు ఉంటే వారిలో ఇద్దరికి లబ్ధి అందిస్తే మిగిలిన 98మంది కూడా వీరితోపాటు శ్రీమంతులైపోతారనే ఆలోచన ఎందుకు చేస్తున్నారో అర్థంకాదు. శ్రీమంతుల సంగతి దేవుడెరుగును.,వీరంతా శతృవులైపోతున్నారు. అలా అని దళితులు ఎంతమంది ఉంటే అంతమందికి రూ.10లక్షలు ఇవ్వడం కూడా ప్రభుత్వానికి సాధ్యం కాదు. బిసి సాయ పథకం కూడా సర్కార్‌కి చేటుకల్గించే పరిస్థితి తెస్తున్నది. అన్నిటికన్నా డబుల్‌బెడ్ రూంల స్కీం చాలా అప్రదిష్టగా తయారయింది. ఇందులోని లోపాలను, అక్రమాలను, చెప్పాలంటే గ్రంధాలవుతాయి.

ఎప్పుడో 2016లో వేసిన పునాదులు ఇంకా అలానే ఉన్నవి కొన్నయితే, అశ్వారావుపేట నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లోనే వీటి ప్రస్తుత స్టేటస్ ఏమిటో ఎంఎల్ఎ సార్ ఒక్కసారి సమీక్షించుకోవాలి. ప్రతీ గ్రామంలో ప్రభుత్వానికి ఈ పథకం సంకటంగా మారింది.

సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులకోసం గిరిజన ప్రాంతాల్లో అవార్డుద్వారా ప్రభుత్వం భూసేకరణ చేసి, ఆ గిరిజన రైతులకు డబ్బు చెల్లించకుండానే వారి పేర్లను ధరణిలో నిర్దాక్షిణ్యంగా తొలగించి వారి రెక్కలు విరక్కొట్టేశారు. నష్టపరిహారం లేకుండా, రైతుబంధు కూడా దక్కకుండా వారు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతున్నారు.

క్షేత్రస్థాయిలో ఇలాంటి సమస్యలు కోకొల్లలు. సమయం మించిపోలేదు, ఎంఎల్ఎ వీటిపై ఇప్పటినుంచీ జాగ్రత్తపడితే, ఎన్నికల నాటికి ఆయన మంచితనానికి తోడుగా ప్రజాసహకారం కూడా దక్కుతుంది. కాంగ్రెస్‌లోని కుమ్ములాటలమీద కూడా ఆధారపడకూడదు. అవేమీ నిలబడవు. ఆ పార్టీ అందరినీ ఓ తాటిమీదకు తెచ్చుకోడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నది.

---

# మహిళా సంఘం కమ్యూనిటి హాల్ భవనం మంజూరు చేసిన ఎమ్మెల్సీ

**చిల్పూర్, జూలై 23 ప్రభాతవార్త :**

మండలంలోని క్రిష్ణాజీగూడెం గ్రామ మహిళలు ఆదివారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారికి తక్షణమే రూ.10లక్షలతో మహిళా సంఘం కమ్యునిటిహాల్ భవనం నిర్మాణంకోసం కృషిచేస్తానని ఎమ్మెల్సీ కడియంశ్రీహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాదం నర్సింహులు, మాజీ ఎంపీటీసీ రాజహంస మల్లారెడ్డి, సీఎలు రజిత మాధవి, మాజీ సర్పంచ్ చేరాలు ఎర్రబెల్లి శ్రీను, భీమన్న, మహిళ అధ్యక్షురాలు సాదం శైలజ, మహిళా సభ్యులు, పార్టీ శ్రేణులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

---

# తగ్గుముఖం పట్టిన గోదావరి

### (మొదటి పేజీ తరువాయి..)

అదేవిధంగా ఉదయం 9 గంటలకు 43.60 అడుగుల ఎత్తులో 9,60,541 నీటి ప్రవాహించి వరద ప్రభావిత ప్రాంత ప్రజలను అయోమయానికి గురి చేసింది. దీంతో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల గోదావరి వరద మొదటి ప్రమాద హెచ్చరికను దాటి 43.40 అడుగులకు చేరుకోగానే అధికారులను అప్రమత్తం చేశారు. ముంపునకు గురయ్యే పరివాహక ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి దృష్ట్యా ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రియాంక అల సూచించారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేయాలని, ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావొద్దని సూచించారు. పొంగిపొర్లుతున్న వాగులు దాటొద్దని చెప్పారు. రహదారులూపైకి నీరు చేరిన ప్రాంతాల్లో రవాణా నియంత్రణ చేసేందుకు బారికేడింగ్ చేయడంతోపాటు ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి యంత్రాంగం కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ కూడా ప్రజలు పలు సూచనలు చేశారు. గోదావరి నదికి వరద వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒక వేళ గోదావరి వరద పెరిగితే లోతట్టు ప్రాంతాల ప్రజలు పోలీసు సిబ్బందికి సహకరించి దగ్గరలోని పునరావాస కేంద్రాలకు వెళ్లవలసిందిగా కోరారు. భద్రాచలంలో కరకట్ట, రెడ్డి సత్రం వైపు ప్రజలు వేళ్ల వద్దని కోరారు. జాలరులు, చేపల వేట చేసే వారు గోదావరిలో, నిండుగా ప్రవహిస్తున్న వాగులలో, కుంటలు, చెరువులలోకి చేపల వేటకు వెళ్లవద్దని కోరారు. ఏదైనా సహాయం కావాలంటే డయల్ 100కు ఫోన్ చేయగలరని, పోలీసు శాఖ ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని వారు తెలియజేశారు.

ఆదివారం ఉదయం 9 గంటలను నుండి 10 గంటల వరకు 43.60 అడుగులకు చేరుకుని 9,60,541 క్యూసెక్కుల వరద నీటి ప్రవాహంతో ప్రవహించిన గోదావరి ఉదయం 11 గంటలకు 43.50 అడుగులకు తగ్గి 9,55,828 ప్రహించింది. అదేవిధంగా 12 గంటలకు 43.40 అడుగులకు తగ్గి 9,51,120ల క్యూసెక్కుల వరద నీటి ప్రవాహంతో ప్రవహించింది. మధ్యాహ్నం 1 గంటలకు ఒకేసారిగా 43.20 అడుగులకు తగ్గి 9,41,704 క్యూసెక్కుల వరద నీటి ప్రవాహంతో ప్రవహించింది. మధ్యాహ్నం 2 గంటలకు 43 అడుగులకు తగ్గి 9,32,288 వరద నీటి ప్రవాహంతో ప్రవపహించింది. రాత్రి 8 గంటలకు 42.4 అడుగుల వరకు గోదావరి నీటి మట్టం తగ్గింది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేయగా వరద ప్రభావిత ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

### బాంబ్ బ్లాస్టింగ్‌కు దెబ్బతిన్న ఇళ్ల బాధితులకు

# అండగా ఉంటాం :డాక్టర్ మట్టా



*సత్తుపల్లి, జూలై 23, ప్రభాతవార్త:*
సత్తుపల్లి పట్టణంలోని ఓసీ ప్రభావిత ప్రాంతమైన ఎన్టీఆర్‌నగర్‌లో బాంబ్ బ్లాస్టింగ్ ప్రభావం వల్ల దెబ్బతిని కూలిపోవడానికి

సిద్ధంగా ఉన్న ఇళ్ల బాధ్యులను కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఆయన సతీమణి డాక్టర్ రాఘమయి, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్‌లు ఆదివారం ఆ ప్రాంతాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ బాంబ్ బ్లాస్టింగ్ ప్రభావంగా ఎన్టీఆర్ కాలనీలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లను వదిలి వెళ్లిపోవాలని సబంధిత నిర్వాసితులకు యాజమాన్యం నోటీసులు పంపడం మరియు ఎటువంటి తాత్కాలిక పునరావాసం ఏర్పాటు చేయకుండా, వారికి సత్తుపల్లి సింగరేణి యాజమాన్యం కానీ, మున్సిపల్‌వారు కానీ ఎటువంటి హామీలు ఇవ్వలేదన్నారు. విషయం తెలుసుకొని నిర్వాసితుల ఇంటింటికీ వెళ్లి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నామన్నామని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం డాక్టర్ రాగమయి, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ బాధితులకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టే వరకు పునరావాసం కల్పించకుండా నోటీసులు ఇచ్చి కాళీ చేయమంటే పనులు చేసుకునే వీరు ఎక్కడుంటారని సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఎటువంటి హామీలు ఇవ్వకపోవడం దారుణమని, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు సింగరేణిపై మరియు సత్తుపల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడతామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్‌నగర్‌లో నివాసముంటున్న బాధ్యులు సర్దార్ బేగ్, రాయిన లక్ష్మీ, పఠాన్ వహీద, భూషనం, కొప్పుల వెంకటేశ్వరరావులకు నోటీసులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలవాల కరుణాకర్, కమల్‌పాషా, నరుకుళ్ల అప్పారావు, వంగరి రాకేష్, రెహమాన్, విరివాడ భూషణం, వైఎస్. రావు, కొత్తపల్లి శివ, దోమ ఆనంద్, క ర్నాటి రమణ, షేక్ రఫి, ఇనూస్, జార్జి, ధర్ముల, నీరుడు రాజేష్, జగన్నాథం, వీరబాబు, మట్టా చెన్నారావు, బిక్కుమళ్ల నరేంద్ర, యాసిన్, తమ్మిశెట్టి గణేష్, శ్రీహరి, బంకా బ్రదర్స్, కొండపల్లి సురేష్, సిరికొండ వీరబాబు, కె.వెంకటేశ్వరరావు, బాబి, కొప్పుల వెంకటేశ్వరరావు, రేసు నవీన్,, నరేంద్ర, శేషు, బ్రహ్మ, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తిలో మెగా జాబ్ మేళా విజయవంతం

### జాబ్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, జూలై 23, ప్రభాతవార్త:*
రాజ్య సభ సభ్యులు, హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తిఇంజనీరింగ్ కకళాశాల చైర్మన్ బండి పార్థ సారథిరెడ్డి ఆలోచన మేరకు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితాలను మెరుగు పరచాలనే ఆలోచనతో మండల పరిదిలోని గంగారం గ్రామంలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్

కళాశాలయందు ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమం విజయవంతమైంది. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సాయినాధుని సన్నిధిలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం సండ్ర వెంక ట వీరయ్య మాట్లాడతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుకుని ఉన్న నిరుద్యోగులైన యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే



సంకల్పంతో రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని జాబ్ మేళాలో పాల్గొన్న ఉద్యోగార్థులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజయం కాంక్షించాలని ఆకాక్షించారు. ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీ, విద్యార్థులను హైదరాబాదు హెటిరో సంస్థ నుండి హెచ్‌ఆర్ జయపాల్ రెడ్డి వారి సిబ్బంది ఇంటర్వ్యూలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుండి సుమారు 500 మంది హాజరు కాగా వీరిలో



180 మందిని వివిధ విభాగాలలో ఎంపిక చేశారు. వీరంతా వచ్చే నెల 7 తేదీ లోగా శిక్షణ పొందుతారని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ సీహెచ్. విజయ్ కుమార్, బీఆర్ఎస్ పట్టణ అద్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, ఎం. అంకం రాజు, కౌన్సిలర్లు అనీల్, రఘు, నర్సింహారావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని విమర్శించే స్థాయి పొంగులేటికి లేదు

### విలేకరుల సమావేశంలో

### కొత్తూరు, కూసంపూడి

*సత్తుపల్లి, జూలై 23, ప్రభాతవార్త:*
నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిత్యం ప్రజల మధ్యే ఉంటూ నిస్వార్థ రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను విమర్శించే స్థాయి మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు

ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం సత్తుపల్లిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను శ్రీనివాసరెడ్డి విమర్శించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. 2022 డిసెంబర్ వరకు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న శ్రీనివాసరెడ్డి ఆ నాడు ఏ పధవులు లేకున్నా ఎస్కార్టు వాహనం, ఇంటి దగ్గర సెక్యూరిటీ గార్డులు, హంగు ఆర్భాటాన్ని కొనసాగించిన ఆయన ఈ రోజు కాంగ్రెస్‌లో పార్టీలో చేరి ఎమ్మెల్యే అనే అహంకారం లేకుండా సామాన్య జీవితం గడుపుతున్న సండ్రను విమర్శిచడాన్ని వారు తప్పు పట్టారు. ఏ రాష్ట్రంలో అమలు చేయనటువంటి సంక్షేమ పధకాలు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే అమలుచేస్తున్నారని, ముందు చూపున్న కేసీఆర్ వల్లే ఈ పధకాలు సాధ్యమవుతన్నాయని అన్నారు. అధికార బీఆర్ఎస్‌లో ఉండి ఆనాడు ఖమ్మం జిల్లాలో వర్గ రాజకీయాలు చేసింది నువ్వు కాదా అని ఈ సందర్భంగా వారు గుర్తు



చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థిని నీకు దమ్ముంటే ప్రకటించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె రఫి, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్‌లు అద్దంకి అనీల్, రఘు, ఆ పార్టీ నాయకులు ఎం. నర్సింహారావు, వేములపల్లి మధు, శ్రీను, పర్వతనేని వేణు, కంటె అప్పారావు, అబ్దుల్లా పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### భార్య మరణవార్త విని వస్తున్న భర్త మృతి

### భార్యాభర్తల మృతితో కన్నీరుపర్యమైన గ్రామం

*వైరా,జులై23,ప్రభాతవార్త:*





వైరా మండలం గన్నవరం గ్రామంలో వన్నా పురపు అలివేలు(50) అనే మహిళ గుండె పోటుతో మృతి చెందారు. కుటుం బీకులు సమా చారంతో భార్య మరణవార్త తెలుసుకున్న భర్త కృష్ణ(55) సూరత్ నుంచి రైలులో ఖమ్మం వస్తూ ఖమ్మం సమీపంలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. రెండు రోజులు వ్యవధిలో భార్యభర్తలు మృతి చెందడంతో ఆ కుటుంబం సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. వైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన వన్నాపురపు కృష్ణ వ్యవసాయ పనులు, సుతారి పనిచేస్తూ జీవిస్తున్నాడు. కృష్ణ బంధువులు సూరత్‌లో నివసిసూనత ఉండటంతో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లాడు. భార్య అలివేలు తమ ఇంటి వదనద పనులు చేస్తూ గుండెపోటుతో కుప్పకూలిపోయింది. స్థానికులు ఆసుపత్రికి తీసుకెళ్లే సమయానికి ఆమె మృతి చెందింది. భార్య మరణవార్త తెలియజేయడంతో కృష్ణ రైలులో ప్రయాణిసూనత ఖమ్మం వస్తుండగా ప్రమాదంలో మృతి చెందాడు. భార్యభర్తల పార్థీవదేహాలను ట్రాక్టర్ వాహనంపై ఊరేగించి అంత్యక్రియలు నిర్వహించారు. భార్యభర్తలు మృతి చెందడం బాధాకరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.



### పంచాయితీ కార్మికులకు అండగా కాంగ్రెస్

*కామేపల్లి, జూలై 23 ప్రభాతవార్త:*
గ్రామ పంచాయితీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఇల్లందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ భూక్యా రామచంద్రనాయక్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య అన్నారు. కామేపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయితీ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక దీక్షా శిబిరాన్ని ఆదివారం సందర్శించి సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికులు న్యాయమైన డిమాండ్లపై 18రోజులుగా దీక్ష చేస్తున్న చలించని ఈ బీఆర్ఎస్ ముఖ్యమంత్రినీ ఏం చేయాలో మీ కార్మిక కుటుంబాలు ఒకసారి ఆలోచించాలని, కనీసం పంచాయితీరాజ్ శాఖ మంత్రి కూడా కార్మిక సంఘాలతో చర్చ జరపకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. అతి త్వరలోనే జేఏసీతో కార్మికుల పక్షాన జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలు, కలెక్టరేట్లు, పంచాయితీరాజ్ కమిషనర్ రేట్లను ముట్టడి చేసే కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కార్మికుల దీక్షకు సహకరించాలని అన్నారు. పూర్తిగా వారి న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు కాంగ్రెస్ పార్టీ వారి వెంట అండదండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, కామేపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలునాయక్, సీపీఎం నాయకులు బదావత్ శ్రీను, కాంగ్రెస్ నాయకులు కొర్ర రాములు, గండు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

*కామేపల్లి, జూలై 23 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన చిటికె మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడు ఆలోత్ లక్కు ద్వారా రూ.5వేలు ఆర్థిక సహాయంను మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక




## పురుగుమందు సేవించి యువతి ఆత్మహత్య

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండల కేంద్రంలో ఓ యువతి పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చర్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న దొడ్డా పృధ్వీ ఉంజుపల్లి గ్రామానికి చెందిన పాయం ఆకాంక్ష గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల ఇరువురు కలిసి చర్లలోని గొళ్లకట్టలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వచ్చిన కలహాల నేపథ్యంలో ఆదివారం ఆకాంక్ష పురుగులమందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో విషయం తెలుసుకున్న అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువుల అబ్బాయి ఇంటి వద్ద మృతదేహంతో ఆందోళన నిర్వహించారు. పృధ్వీ వేదింపుల కారణంగానే అమ్మాయి ఆత్మహత్యకు పాల్పడిందని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన కారులతో చర్చించారు. బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆకాంక్ష మృతికి కారణంగా బావిస్తున్న పృధ్వీ స్థానిక పోలీస్ స్టేషన్ సరెండ్ అయ్యినట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి సిఐ అశోక్‌ను వివరణగా కోరగా పృధ్వీ ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌లో లొంగిపొయాడని, ఈ ఘటనకు సంబంధించి విచారించి తగిన న్యాయం చేస్తామని అన్నారు.

## గోదావరి పరివాహక గ్రామాలలో శానిటేషన్ పనులు ముమ్మరం

**-పరివాహక గ్రామాలను సందర్శించిన దుమ్ముగూడెం తహసిల్దార్, ఎంపీడీవో**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని గోదావరి పరివాహక గ్రామాలైన పర్ణశాల కాశీనగరం, సున్నంబట్టి వర్క్‌షాపు దుమ్ముగూడెం తదితర గ్రామాలలో దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు ఆదేశాలతో గ్రామపంచాయతీ సిబ్బంది శానిటేషన్ పనులను ముమ్మర పరిచారు. ఇటీవల గోదావరి నది నీటిమట్టం పెరగడంతో పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. గోదావరి నీటి మట్టం తగ్గుముఖం పట్టడంతో గ్రామాలలో శానిటేషన్, క్లోరినేషన్ పనులను నిర్వహించారు. అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు, వరదల పట్ల కూడా అప్రమత్తంగా ఉండి అధికారుల ఆదేశాలను అనుసరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్ సున్నంబట్టి గ్రామాన్ని ఆదివారం సందర్శించారు. గ్రామంలోని పరిస్థితులను సమీక్షించారు. గోదావరి వరద పరిస్థితిని గ్రామస్తులతో మాట్లాడారు. గోదావరి వరదల పట్ల, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడి నర్సయ్యపై కేసు నమోదు చేయాలి

**-ఏఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర ఫిర్యాదు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇల్లందు మాజీ శాసనసభ్యుడు గుమ్మడి నర్స య్య గిరిజనేతరులతో కలిసి వారి కార్యక్రమాల్లో పాల్గొని గిరిజనేతరులకు ఏజెన్సీలో మౌళిక సదుపాయాలు కల్పించాలని వత్తాసుగా మాట్లాడడం ఆదివాసీ జాతిని కించపరచడమేనని ఆదివాసీల మనోభావాలను దెబ్బతినేలా మాట్లాడిన గుమ్మడి నర్స య్యపై కేసు నమోదు చేయాలని ఏఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఏఎస్పీ, ఏపీఎస్‌పీ అద్యక్షులు పూనెం శ్రీనివాస్ ఆదేశాల మేరకు గుమ్మడి నర్స య్యపై ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గిరిజనేతరులకు వత్తాసుగా మాట్లాడడం ఆదివాసీ జాతికే సిగ్గుచేటని ఆదివాసీ జాతిలో పుట్టి ఓటు బ్యాంకు రాజకీయం కోసం గిరిజనేతరులకు హక్కులు కల్పించాలని మాట్లాడడం అన్యాయమని ఆయన అన్నారు. సమావేశంలో పాల్గొన్న కోరం కనకయ్యపై కూడా కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కుర్సం మహేష్, తాటి బన్ని, పలువురు ఏఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న ప్రతి సాగుదారుడికి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**-న్యూడెమోక్రసీ**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



రాష్ట్రంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి సాగుదారుడికి పోడు భూములకు పట్టాలు ఇస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు వైఎస్‌రెడ్డి అన్నారు. గతంలో పోడు సాగుదారులందరిని దరఖాస్తు చేసుకోమన్న రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్సి కమిటీ సూచన మేరకు 14 లక్షల 50 వేలకే పట్టాలు అప్లై చేసుకుంటే వారందరి దరఖాస్తులను తిరస్కరించి 7 లక్షల 50 వేలకకే పట్టాలు ఇస్తానని చెప్పిన కేసీఆర్ నేడు 4 లక్షల 6వేల మందికి పట్టాఉల ఇవ్వడంలో అంతర్యేమిటో చెప్పాలని ఆయన అన్నారు. దీనితో గిరిజనులకు గిరిజన నేతరులకు మధ్య సమస్య ఏర్పడిందని, ఈ సమస్యకు ప్రభుత్వమే కారణమని, అందుకే ప్రభుత్వం 2006 చట్టం ప్రకారం సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీగా కోరారు. ఈనెల 31న ఐటీడీఏ పీఓను కలవనున్నామని, కావున తక్షణమే ఇప్పటికైనా రీసర్వే చేసి పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పివైఎల్ జిల్లా నాయకులు బర్ల రామకృష్ణ, కళింగ రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత ఎండు గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ గణేష్, కొత్తగూడెం ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ తిరుపతి, కొత్తగూడెం ఏఈఎస్ కరం చంద్ ఆధ్వర్యంలో భద్రాచలం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేయగా అనుమానస్పదాంగా ఉన్న రెండు ద్వీచక్ర వాహనాల నుండి సుమారుగా 14.2 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకొని 4 వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ వాహన తనిఖీలలో సీఐలు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ సర్వేశ్వర్, కొత్తగూడెం టాస్కోఫర్స్ సీఐ నాగేశ్వరావు, భద్రాచలం ఎక్సైజ్ సీఐ రెహమున్నిసా బేగం, ఎస్ఐలు ముభాశీర్ అహ్మద్, సందీప్, రతన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ రద్దు చేయాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



సారపాక పంచాయతీ కార్మికులు సమ్మె కేంద్రాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సా రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తు వెంకటేశ్వర్లు సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలియజేస్తూ, నాయకులు నర్సా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గతంలో అనేకమైన హామీలు పంచాయతీ కార్మికులకు ఇచ్చారని, అవి అమలు అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామని, గోదావరి వరదలు రావడం వల్ల భద్రాచలం ప్రాంతంలో రాములవారి గుడి పక్కన ఉన్న కాలనీలో నీటిలో బ్యాక్ వల్ల మునిగింది. సమ్మె చేస్తున్న కార్మికులే సొచ్చేంతంగా వెళ్లి వారిని మేరక ప్రాంతానికి తరలించి, ఆ ప్రాంతం బ్లీచింగ్ చల్లటం, శుభ్రపరటం అనేది చేయడం జరుగుతుందని, దాన్ని సాగా తీసుకొని ఇతర మండలాలలో గ్రామాలలో పనిచేయమని అంటున్నారు. సమ్మె భద్రాచలంలో ఏమి లేదు, మీరందరూ పనుల్లోకి రావాలని గ్రామపంచాయతీ సెక్రటరీలు కార్మికులపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని, అయిన సమ్మె విజయవంతంగా కొనసాగించాలని, కార్మికులు భయపడద్దని, సమ్మె ఇంకా నాలుగు రోజుల్లో పరిష్కారం మార్గం కార్మికులకి వస్తుందని, అప్పుడు దాకా ఓపికతో సమ్మెని కొనసాగించాలని, ఆ రకంగా కార్మికులు ఐక్యంగా కలిసికట్టుగా ఉండాలని, ఆ రకమైన వాతావరణంలో మీరు ఉన్నప్పుడే మీకు సంబందించిన వేతనాలు వచ్చే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యాకోబ్, సురేష్, ఎస్‌కే.జాన్‌మియా, నాయుడు, బత్తుల ఏడుకొండలు, రాజు, ధమంతి, వెంకటమ్మ, రోశమ్మ, రాధా, లక్ష్మి, సునీత, పద్మ, సువాలి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సానికొమ్ము శంకర్‌రెడ్డికి ఘనంగా సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

స్థానిక రూపా స్కూల్ నందు ఆదివారం ఐటిసి బిఆర్‌టియు కార్మిక సంఘం అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్‌టియు కార్మిక సంఘం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వైఎస్ బోర్డు సభ్యులు సానికొమ్ము శంకర్‌రెడ్డి భద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహిలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. సానికొమ్ము శంకర్‌రెడ్డి అతి చిన్న వయస్సులో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకమైన శ్రమశక్తి అవార్డు అందుకున్న నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వసంతరావు, మునికేశవరావు, బ్రహ్మరెడ్డి, యశోధ రాంబాబు, ప్రభాకర్ గుప్తా, మధు, నాగేశ్వరరావు, బాలాజీరావు, పలివెల రవికుమార్, అజీమ్, సాగర్, వరలక్ష్మి, రమేష్, శ్రీధర్‌రెడ్డి, చలపతి, శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సారపాక రోడ్డుపై గుంత, ఆదమరిస్తే అంతే సంగతులు

**-మానవత్వం చాటుకున్న స్థానికులు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గం పహాడ్ మండలం సారపాక రాష్ట్రీయ రహదారి బాబ్జి మెకానిక్ షాపు ముందు పెద్ద పెద్ద గుంతలతో రోడ్డు పాడయింది. రోడ్డు ప్రమాద భరితంగా మారింది. రోడ్డు మధ్యలో గుంత ఏర్పడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోన్న ఆందోళన నెలకొందని సారపాక ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. దీనిపై స్థానిక బాబ్జి మెకానిక్ యజమాని బాబ్జి, పక్కన ఉన్న ఐరన్ షాప్ యజమాని వనమా వెంకన్న ఇద్దరు కలిసి వారి వద్ద ఉన్న సిబ్బందితో గుంతలో ఉన్న నీటిని పక్కకు తొలగించి గుంతలో మట్టి పోసి ప్రమాదం జరగకుండా చెట్టు కొమ్మను అడ్డుపెట్టారు. వారిని పలువురు వాహనదారులు అభినందించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణం స్పందించి రాష్ట్రీయ రహదారికి తాత్కాలిక మరమ్మత్తులైన చేపట్టాలని వాహనదారులు కోరారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మహబూబాబాద్ న్యూస్‌సెంటర్, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని కురవి రోడ్‌లో ఉన్న బంకెట్‌హాల్‌లో శ్రీరామకృష్ణ విద్యాలయానికి చెందిన 1993-94విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆపాక్యయంగా పలకరించుకొని కష్టసుఖాలను తెలుసుకొని ఆనందపర్వంలో మునిగితేలారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిధులుగా పాఠశాల కరెస్పాండెంట్ గుండోజు దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు విలువలతో కూడిన జీవితాన్ని గడుపాలన్నారు. తమ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను ఆదిరోహించారని అన్నారు. ఆనాటి మా విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడి ఉన్నత స్థాయిలో ఉన్నారని గర్వంగా చెప్పారు. అంతేకాకుండా విదేశాలలో కూడా స్థిరపడిన విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో మంచిస్థాయిలో ఉండడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఆనాటి చిరుజ్ఞాపకాలు మరోసారి నెమరువేసుకోవడం ఎంతో ఆనందంగా



ఉందన్నారు. మా విద్యార్థుల పిల్లలు కూడా డాక్టర్లు, ఇంజనీర్లు, ఇతర రంగాలలో మంచిస్థానంలో ఉన్నందుకు గర్వపడుతున్నామన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మళ్లీమళ్లీ చేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పూర్వ విద్యార్థి ముస్తాఫా మాట్లాడుతూ.. ఆనాటి ఉపాధ్యాయులు మాకు విలువలతో కూడిన విద్యను అందించడం వల్లనే మేము ఇంతటిస్థాయికి వచ్చామని అన్నారు. ఆనాడు మమ్ములను బెత్తంతో కొట్టి చదువు చెప్పడం వల్లనే క్రమశిక్షణతో మేము ఎదిగామన్నారు. ఇంతటిస్థాయికి ఎదగడానికి కారణమైన ఆనాటి ఉపాధ్యాయులకు పాదాభి వందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఆనాడు గురువులంటే మేమంతా దైవంగా భావించేవారమని అన్నారు. అనంతరం విద్యార్థులు హెచ్.ఎం మహేందర్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, కృష్ణమాచారి, సుధాకరాచారి, కనకయ్య,సతీష్, పద్మలను ఘనంగా సత్కరించారు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబాని, చరణ్, శ్రీనివాస్, ఉమారాణి, ముస్తాఫా, అనుపమ తదితరులు పాల్గొన్నారు.

-----

## వైభవోపేతంగా శ్రీభూ వరహార మహాయజ్ఞం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

భూ, గృహ, నిర్మాణ, వ్యవసాయ అనుకూలత, పర్యావరణ పరిరక్ష ణలకై నిర్వహించ తలపెట్టిన అష్టోత్తర (108) కుండాత్మక విశ్వశాంతి శ్రీభూ వరాహ మహాయజ్ఞాన్ని ఆదివారం యాదగిరిగుట్టలో పాత గుట్టకు వెళ్ళు దారిలో జీఎంఆర్ బృందావనం సముదాయంలో వైభవోపేతంగా నిర్వహిం చారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంను సైతం లెక్కచే యకుండా ఏక కుండాత్మక యజ్ఞం జరిపించారు.

## దివ్యాంగుల పెన్షన్‌పెంపుపై ఎమ్మెల్యే హర్షం



మహబూబాబాద్, జూలై23, ప్రభాతవార్త

దివ్యాంగులకు రూ.వెయ్యి పెన్షన్ పెంచి రూ.4016అమలు పరుస్తూ జీవో జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులతో కలసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల పరిపాలనలో కనీవిని ఎరుగని రీతిలో సబ్బండవర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తూ దేశానికే తెలంగాణను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన మహనీయుడు సిఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, గోగుల రాజు, మార్నేని రఘు, డౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, ఖలీల్, శివ, రంగ్యా, రాజ్‌కుమార్ బారాస నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## అరకు టూర్‌కు వెళ్లివచ్చిన దైద వెంకన్న

మహబూబాబాద్, జూలై23, ప్రభాతవార్త

తెలంగాణ జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో అరకుతో పాటు వివిధ ప్రాంతాలలో పర్యటించడానికి మహబూబాబాద్ పట్టణానికి చెందిన హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న ఇటీవల వెళ్లివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ జిల్లాల నుండి జీవవైవిధ్య కమిటీ సభ్యులు 17మందితో కాకినాడపోర్ట్, అడ్డతీగల, ఏలేశ్వరం, పాడేరు, కీళ్లగూడెం తదితర ప్రాంతాలలో సందర్శించి ఆయుర్వేద మొక్కలను పరిశీలించి వాటి నుండి ఔషధాలను ఎలా తయారుచేయాలని శిక్షణ ఇచ్చారన్నారు. అడ్డతీగల పట్టణంలో ఆయుర్వేద వైద్యశాల భవనాన్ని ఆదివాసుల వైద్యం కోసం జపాన్‌కు



చెందిన మసాహిరో ఒక్వా కట్టించెనట్లు తెలిపారు. ఏలేశ్వరంలో తక్కువ ఎత్తు ఉన్న గోవుల గురించి వివరించారన్నారు. పాడేరులో వనమూలికల వైద్యవిధానం గురించి, కీళ్లగూడెంలో చిరుధాన్యాల పంటలు ఎలా పండిస్తారో తెలిపారని అన్నారు. పాలేకర్ ప్రకృతి విధానం ద్వారా మాత్రమే అధిక దిగుబడి సులువవుతుందని రైతాంగాన్ని చైతన్యం చేయడం తమ ప్రధాన లక్ష్యమన్నారు. చిరుధాన్యాల



పంటలు రాగులు, కొర్రలు, పచ్చపెసర నాలుగు రకాల కందులు, మినుములు, సన్నధాన్యం తదితర 205రకాల పంటలు పండించి రైతులే స్వయంగా సంతలో వినియోగదారులకు విక్రయిస్తారన్నారు. అరకు మ్యూజియంలో ఆదివాసి జీవనశైలి ఉట్టిపడేలా ఆకృతులు సందర్శకులను కనువిందు చేస్తాయని అన్నారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ వరలక్ష్మి, గోపి, గుగ్గిలపు బుల్లెయ్య, కృష్ణమరాజు కమిటీ సభ్యులు తదితరులు ఉన్నట్లు తెలిపారు.

-----

## స్టడి లైట్‌ను తయారుచేసిన హర్షిత్

మహబూబాబాద్, జూలై23, ప్రభాతవార్త



హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న కుమారుడు హర్షిత్ చిన్నతనం నుండి ఏది చూసినా దానిని తయారుచేయలనే పట్టుదలతో వెంటనే తయారుచేసేవాడు ఇందులో భాగంగా 6వ తరగతి చదువుతున్న చిన్నారి హర్షిత్ చదువుకోవడానికి వీలుగా ఉండేలా స్టడీలైట్‌ను తయారుచేసి అబ్బురపరిచాడు. చిన్నతనంలోనే తండ్రి దైద వెంకన్నకు తోడుగా ఉంటూ ఇంటికి వచ్చిన వారికి 10వేల మొక్కలను అందజేసినందుకు చైల్డ్‌లైన్ వారు అవార్డును కూడా అందజేశారు. ఈ స్టడీలైట్ తయారికి ఒక బాక్స్, రెండు సెల్స్, సన్నని రాడ్డును ఉపయోగించాడు. హర్షిత్ ఉన్నత చదువులు చదివి మరెన్నో అద్భుతాలు సృష్టించి తల్లిదండ్రులకు, తెలుగుగడ్డకు, మహబూబాబాద్ జిల్లాకు పేరుప్రఖ్యాతులు తీసుకరావాలని ప్రజలు కోరుతున్నారు.

## కొత్త మెనూకు బడ్జెట్ ఇచ్చేదాకా పాత మెనూనె కొనసాగిస్తాం

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

కొత్తమెనూకు బడ్జెటన ఇచ్చేదాకా పాత మెనూతోనే మధ్యాహ్న భోజనాన్ని నిర్వహిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. ఆదివారం మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేముల రుజన్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెరిగిన ధరలతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా అవస్థలు పడుతుంటే ప్రభుత్వం కొత్తమెనూతోనే వండాలని ఒత్తిడితేవడం బాధాకరం అన్నారు. దశలవారిగా పోరాటాలు నిర్వహించిన ఫలితంగా



అసెంబ్లీలో వేతనాలు పెంచారని, వాటి అమలు కోసం జూలై 1011,12తేదీల్లో నిర్వహించిన టోకెన్‌సమ్మె ఫలితంగా పెంచిన వేతనాలు అమలు చేస్తామని విద్యాశాఖ మంత్రి ప్రకటించారని, అసెంబ్లీలో ప్రకటించిన నాటి నుండి పెంచిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలని లేనిపక్షంలో ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. కార్మికులకు ఇచ్చే అరకొర వేతనాలు ప్రతినెల మొదటివారంలోనే చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించాలన్నారు. ఈ సమస్యలపై ఎంఈవో, డిఈవోలకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్.ధనలక్ష్మి, నాయకులు సుజాత, మమత, యాకమ్మ, ఉపేంద్ర, సరోజ, శైలజ, అరుణ, మైబు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



కురవి, జూలై23, ప్రభాతవార్త

తండాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని కురవి జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఐటిడిఏ శాఖ ఆధ్వర్యంలో రూ.5లక్షలతో మంజూరైన సిసిరోడ్డు పనులను సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ ఆధ్వర్యంలో గేటుతండాలో ప్రారంభించారుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసం తండాలను గ్రామపంచాయతీలుగా చేసి తండాలకు నిధులు వెచ్చించి వాటిని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాంబాబు, భవాని, ఉపేందర్,జాఫర్‌ఖాన్, రాజు, భద్‌సింగ్, బారాస నాయకులు అనిల్‌రెడ్డి, వెంకన్న, జితేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లేష్, ఉపేందర్, రామన్న, వెంకట్‌చారి, సురేష్, నాగన్న, లాలు, చందు, దేవుల, వీరభద్రం, నర్సింహ, చంద్రు, యూత్ సభ్యులు లక్ష్మణ్, విజయ్, వెంకటేష్, సురేష్, సందీప్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యాకు ప్రజలే బుద్దిచెబుతారు

కురవి, జూలై23, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గంలో ఇష్టారీతిలో పరిపాలన సాగిస్తూ ఇసుక దోపిడి చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధిచెబుతారని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. ఆదివారం ఒ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో విద్యార్థిలోకం పిజిలు, పిహెచ్‌డిలు చేసి ఉద్యోగాలు రాక అవస్థలు పడుతున్నారని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, పండించిన పంటను విక్రయిస్తుంటే మీ సొంత మిల్లులో తరుగు పేరుతో రైతులను మోసం చేసింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. రెడ్యానాయక్‌ను ఎమ్మెల్యేగా, కూతురును ఎంపిగా గెలిపిస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి



తప్పా బిఆర్ఎస్‌లోకి పోయాక చేసిన అభివృద్ధిని చూపిస్తారా అని సవాల్ విసిరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.




# పంచాయతీ కార్మికుల సహనాన్ని పరీక్షించొద్దు

## - సమ్మె నివారణ చర్యలు చేపట్టండి : కూనంనేని

కొత్తగూడెం, జూలై 23 - (ప్రభాతవార్త): తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారని, కార్మికుల సమ్మె ఉద్యమాన్ని నిర్లక్ష్యం చేస్తూ వారి సహనాన్ని పరీక్షించొద్దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరసన శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి మాట్లాడారు. 18 రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదంటూ ఆగ్రహంవ్యక్తం చేశారు.



కనీస వేతనాలు, పనిభద్రత, జీవోలు, చట్టబద్ద హక్కుల అమలునే కార్మికులు కోరుతున్నారే కానీ వారివి గొంతెమ్మ కోర్కెలు కాదని, అవి రాష్ట్ర ముఖ్యమంత్రి పరిధిలోనివేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, జేపీయూ జేపీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీస్‌కు నిదర్శనం పాల్వంచ పోలీస్

### - వృత్తి ధర్మాన్ని పాటిస్తూ విద్యార్థి దశను గుర్తు చేసుకుంటూ

పాల్వంచ, జూలై 23 - (ప్రభాతవార్త): తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు నేనున్నాను అంటూ సీఐ వినయ్‌కుమార్ భరోసా ఇస్తున్నారు. విద్యార్థులను, పోలీసులకు దగ్గరగా వారిలో ఉండే భయాన్ని తొలగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణ నైపుణ్యతను ప్రోత్సహిస్తున్న సీఐకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాల్వంచకి సీఐగా వచ్చిన వినయ్‌కుమార్ రియల్ హీరో అంటూ పొగుడుతున్నారు.

## విధుల్లో చేరిన ఎస్సైలు

పాల్వంచ క్రైం, జూలై 23 - (ప్రభాతవార్త):



ఇటీవల జరిగిన ఎస్సైల బదిలీల్లో భాగంగా పాల్వంచ పట్టణ, రూరల్ ఎస్సైలుగా నియమితులైన వారు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. పాల్వంచ పట్టణ ఎస్సైగా బాణాల రాము, పాల్వంచ రూరల్ ఎస్సైగా కార్తీకల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది వారికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం

కొత్తగూడెం, జూలై 23 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మొగిలిపాక రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏరియాలోని ఆర్‌సీహెచ్‌పీలో యూనియన్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, దాసరి శ్రీను, కొలువురు శ్రీనివాస్, కొత్తూరు శ్రీనివాస్, ఉదయ భాస్కర్, యాకుబుద్దీన్, ఆనంద్ ప్రేమ్, డీఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## స్నేహితులు దేవుడిచ్చిన వరం

### - రామచంద్ర హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

లక్ష్మీదేవిపల్లి, జూలై 23 - (ప్రభాతవార్త): పుట్టినప్పుడు... తల్లిదండ్రులు కుటుంబీకులు అందరూ ఉంటారు.. కానీ తొలి స్నేహితులని పాఠశాలలో చదువుకునేటప్పుడే పరిచయం అవుతారని... దేవుడిచ్చిన వరం స్నేహితులని పూర్వ విద్యార్థులు అభిప్రాయ పడానదరు. రామచంద్ర హైస్కూల్‌లో 1982-83లో పదో తరగతి పూరినత చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆదివారం ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న స్నేహితులు ఒక దగ్గరికి చేరి ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.




## సీతంపేట బంజరలో ఘనంగా తీజ్ వేడుకలు

సుజాతనగర్, జూలై 23 - (ప్రభాతవార్త):



మండలంలోని సీతంపేటబంజర గ్రామంలో ఆదివారంనాడు తీజ్ వేడుకలు ఘనంగా జరిగాయి. గిరిజన లంబాడీల అతిపెద్ద పండుగ అని పిలువబడే తీజ్ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు యువతులు ఎంతో నియమనిష్టలతో పెంచిన గోధుమనారును అమ్మవారి ఆలయంలో ఉంచి పూజలు చేసిన అనంతరం వాటిని తెంపి నదిలోనిమజ్జనం చేసే సంప్రదాయమే తీజ్ వేడుక. యువతులు తాము పెంచిన తీజ్‌ను తెంపమని... నిమజ్జనం చేయమంటూ కన్నీటితో వీడ్కోలు పలుకుతారు. ఈ అపురూపమైన ఘట్టాన్ని తిలకించేందుకు బంధుమిత్రులంతా చేరి సాగనంపుతారు. ఈ సందర్భంగా గ్రామంలో డీజే పాటలతో స్టెప్పులేశారు. పలు పార్టీల నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన త్రీటౌన్ ఎస్సైలు

కొత్తగూడెం క్రైం, జూలై 23 - (ప్రభాతవార్త):



జిల్లాలో పనిచేస్తున్న 37 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో బదిలీ అయిన వారంతా వెంటనే విధుల్లో చేరుతున్నారు. కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్సైలు జీవన్‌రాజ్, విజయకుమారిలు ఆదివారం విధుల్లో చేరి సంతకాలు చేశారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్సై సంతోష్‌కుమార్

లక్ష్మీదేవిపల్లి, జూలై 23 - (ప్రభాతవార్త):




లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సైగా సంతోష్‌కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని, అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

## హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

గార్ల, జూలై23 (ప్రభాతవార్త): మాయమాటలతో కాలయాపన చేయకుండా తక్షణమే పాఖాలయేటిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, నాయకులు గుండా వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిడ్జినిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో చెక్‌డ్యాంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మన తెలంగాణాచ రాష్ట్రంలో మననిధులు మన సమస్యలు మనమే పరిష్కరించుకోవడం ఇది ప్రజాపరిపాలన అని మాయమాలు చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలగోడు పట్టదం లేదా అన్ని ప్రశ్నించారు. 9సంవత్సరాల కాలం నుండి నిర్మాణం చేవదుతామని ప్రతియేటా మాయమాటలతో కాలంవెల్లబుచ్చుతుందన్నారు. ప్రతియేటా వానాకాలంలో చెక్‌డ్యాం మీదుగా వరదనీరు ప్రవహించడంతో రాంపురం, మద్దివంచ పంచాయితీల గ్రామాలు మండలకేంద్రానికి సరియైన రహదారి మార్గం లేక అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారని, అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్తుల అవస్థలు మరిచెప్పనక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే హరిప్రియనాయక్ గొప్పలు చెప్పుకుంటున్నారు, ఇదేనా అభివృద్ధి ఎక్కడ జరిగింది అభివృద్ది మండలంలో ప్రధాన సమస్యగా యేండ్ల తరబడి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ధీనావస్థలు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టని యెడల దశలవారిగా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు శంషాద్‌బేగం, ఎంపిటిసి2 పసుపులేటి సుజాత రామారావు, బావనపల్లి సుందర్, పోలంపల్లి భిక్షపతి, దీకొండరాము, గుగులోత్ హరి, ఎర్రగడ్డ శ్రీనివాస్, జగదీష్, ఎల్లంకి సాయికుమార్, గోను నగేష్, పిల్లలమర్రి వీరస్వామి, తదితరులున్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

గార్ల, జూలై23 (ప్రభాతవార్త): మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలను అర్ధనగ్నంగా వీధుల్లో ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన అదవి మానవమృగాలను కఠినంగా శిక్షించాలని తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు డిమాండ్ చేశారు. మహిళలు, గిరిజన, దళిత ప్రజలపై దాడులు చేసేవారిపై ఉదాసీన వైఖరి అవలంభించడం దేశసార్వభౌమ అధికారానికి ప్రమాదకరమన్నారు. సంఘవిద్రోహులను, అసాంఘికశక్తులు పట్ల కఠినంగా వ్యవహరించి వెంటనే శిక్షించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

**పిడిఎస్‌యు ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం:** మహిళలపై అత్యాచారం ఘటన జరిగి 2నెలలు గడుస్తున్నా ప్రపంచానికి తెలియకుండా అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం దుర్మార్గమైన చర్యని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ అన్నారు. మద్దివంచ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడుతు అడవిప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజన తెగజాతుల మధ్య విద్వేషపూరిత ఘర్షణలు పెంచిపోషిస్తుండటంతో ఘర్షణ వాతావరణంలో వందలాది మంది ప్రాణాలు పోతున్నా, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా రక్షించడంలో అధికార పాలనయంత్రాంగం విఫలమవుతుందని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిచ్చు, సతీష్, నాగరాజు, ఆకాష్, వినూష, శ్రీధర్, తదితరులున్నారు.

# పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలు భేష్




*పాల్వంచ, జూలై 23 - ప్రభాతవార్త:*
పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలు భేష్... కార్పోరేట్ హాస్పిటల్‌కి ధీటుగా డాక్టర్ నూకల సింధు వైల్య సేవలు అందిస్తున్నారు. సోంపల్లి గ్రామస్తులు గత ఒక నెల నుంచి డెంగూనయ జ్వరంతో కొట్టుమిట్టుతున్న నేపద్యంలో మీకు ఎలాంటి భయం లేదు నేనున్నా అంటూ భరోసా కల్పిస్తున్నారు. ఎంతమంది నైనా చేర్చుకోండి... పడకలు లేవు... అని చెప్పొద్దంటూ సూపరింటెండెంట్ ఆజ్ఞకు అనుగుణంగా 15 నుంచి 20 మంది సోంపల్లి గ్రామస్తులు డెంగ్యూతో ఆస్పత్రిలో చేరారు. వంద శాతం చికిత్స నర్సుల సేవలు భేష్ అంటూ ట్రీట్‌మెంట్ పొందిన గ్రామస్తులు చెప్తున్నారు... వివరాలిలా ఉన్నాయి... పెంకే అనసూర్య సోంపల్లి గ్రామస్తులు. డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లగా కారోనపరేట్ ఆస్పత్రికి ధీటుగా డాక్టర్ నూకల సింధు వైద్య సేవలు అందించి పేద ప్రజల పక్షంగా నేనున్నా మనో ధైర్యం నింపుతు మంచి సేవలు అందించి మూడు రోజుల్లో పూర్తిగా క్యూర్ చేసి ఫీవర్‌కి కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందించారు. నస్కూరి రాకేష్, బింగి శివరాం, బోరెం సంపత్, పెంకె ప్రేమలత, పెంకే వెంకటేశ్వర్లు, బత్తుల సాయి సందీప్, నస్కూరి వెంకట్రావ్, సుజాత, పొందు లక్ష్మీ, పెంకె ఈశ్వరమ్మ, బింగి వెంకటేశ్వర్లు, బోరెం జయలు డెంగ్యూతో బాధపడుతూ ట్రీట్‌మెంట్ తీసుకున్నారు.




## విద్యుత్ షాక్‌తో సెక్యూరిటీ గార్డు మృతి

*పాల్వంచ క్రైం, జూలై 23 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న వీసారపు రవిబాబు (54) మృతి చెందాడు. పోలీస్ విచారణలో భాగంగా రవిబాబు పక్కన ఉన్న మోటార్ స్విచ్ వేయడానికి వెళ్లే క్రమంలో ఫీడ్స్ వచ్చి కాలుజారి పక్కన ఉనన బురద గుంటలో పడ్డాడు. తోటి సెక్యూరిటీ గమనించి యాజమాన్యానికి, తన కొడుకు అరుణ్‌కు తెలియజేశారు. తన కుమారుడు వెంటనే తన మిత్రులతో ఘటన స్థలాన్ని చేరుకొని పట్టణ ప్రభుత్వ ఆస్పత్రులకు తీసుకొని రాగా అప్పటికే రవిబాబు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

## మణిపూర్ ఘటనలపై ప్రధాని మోడీ స్పందించాలి

*చంద్రుగొండ, జూలై 23 - ప్రభాతవార్త:*




మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించాలని సీపీఎం చంద్రుగొండ మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. పార్టీ మండల కమిటీ సభ్యులు పెద్దని వేణు మాట్లాడుతూ... భారతదేశంలో ఈశాన్య భారతంలో ఉన్న మణిపూర్ సుందరమైన ప్రాంతాలు మత కల్లోల రూపంలో హింసకు తావివ్వడం వల్ల దేశంలోకి పెట్టుబడులు రాక అంతర్జాతీయంగా దేశం వెనుకకు పోయే అవకాశం ఉందని అన్నారు. దేశానికి సేవ చేసిన సైనికుల భార్యను వివస్త్ర చేసి నడిరోడ్డుపై ఊరేగించడం దారుణమని, ఇది దేశానికి సిగ్గు చేటని అన్నారు. అనంతరం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామడుగు వెంకటాచారీ, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, పెట్రో వీరభద్రం, జైతూనే బేగం, బత్తుల నాగేశ్వరరావు, అబ్దుల్ రెహమాన్, అప్పారి నాగేశ్వరరావు, తలారి పవన్‌కల్యాణ్, నందునూరి వినోద్, కొండ వంశీ, రాజు, నరేందర్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనలకు నిరసనగా ర్యాలీ

*జూలూరుపాడు, జూలై 23 - ప్రభాతవార్త:*
మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలు, మహిళలపై జరిగిన దాడికి నిరసనగా ఆదివారం మండల కేంద్రమైన జూలూరుపాడులో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి మీదుగా కొనసాగిన ర్యాలీ గుండెపుడి క్రాస్‌రోడ్ చేరుకొని కూడలిలో మానవహారం నిర్వహించారు. మణిపూర్ అరాచకాలను దేవుడు ఆపాలని, మణిపూర్‌లో క్రైస్తవ మహిళలకు భద్రత కల్పించాలని, మణిపూర్‌లో దేవుని సమాధానం దిగి రావాలని అనే నినాదాతో ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ లీల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, ధరావత్ రాంబాబు, ప్రజాపంథ మండల నాయకులు ధర్మ గోపాలరావు, మండలంలోని పాస్టర్లు నతానియేల్, మహేష్, విక్టర్, సంఘస్తులు పాల్గొన్నారు.




## బాధ్యతలు చేపట్టిన ట్రాఫిక్ ఎస్సై నరేష్

*కొత్తగూడెం క్రైం, జూలై 23 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైగా నరేష్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. పాల్వంచ టౌన్ ఎస్సైగా పనిచేస్తున్న ఆయనను కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైగా బదిలీ చేయడంతో ఆయన ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

*పాల్వంచ, జూలై 23 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆదివారం కావడంతో జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం అంతా సందడిగా మారింది. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కలను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసైఆదాలు స్వీకరించారు. ఆలయ ఈవో రజనీకుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి, కిలారు నాగమల్లేశ్వరరావు, చింతా నాగరాజు, గంధం వెంగళరావు, భక్తులకు అవసర ఏర్పాట్లు చేశారు.

## అమ్మవారిని దర్శించుకున్న భట్టివిక్రమార్క సతీమణి నందిని

*పాల్వంచ, జూలై 23 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలంలోని కనకదుర్గ దేవస్థానంలో ఉన్న పెద్దమ్మతల్లి అమ్మవారిని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాన్ని అందజేశారు.

## ఇల్లెందు ఏరియా జీఎంను కలిసిన రజాక్

*కొత్తగూడెం, జూలై 23 - ప్రభాతవార్త:*



సింగరేణి ఇల్లెందు ఏరియా నూతన జీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జాన్ ఆనంద్‌ను టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఘనంగా సన్మానించారు. కార్మికుల సమస్యలపై చరినచంచారు. జాన్ ఆనంద్ కొత్తగూడెం ఏరియాలోని వీకే 7 మైన్‌లో చేసిన రోజులను, అక్కడి కార్మికుల, అధికారుల గురించి గత అనుబంధాన్ని రజాక్‌తో గురునత చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు శ్రీరంగనాథ్, డీవైజీఎం పర్సనల్ మోహన్‌రావు, ఎస్టేట్ ఆఫీసర్ మహేష్, సదానందం, గోపి కుమార్ స్వామి, విప్లవ్‌రెడ్డి, రవి నాయక్, ఈర్యా, విజయ్, మధు, అజ్జుపాషా పాల్గొన్నారు.

## దేశంలో అత్యధిక కార్మిక సభ్యత్వం కలిగిన యూనియన్ బీఎంఎస్

**- ఆవిర్భావ దినోత్సవంలో మాధవ్‌నాయక్**

*కొత్తగూడెం, జూలై 23 - ప్రభాతవార్త:*



భారతీయ మజ్దూర్ సంఘ్ మన దేశంలో అత్యధిక కార్మిక సభ్యత్వం కలిగిన యూనియన్ అని బీఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్ నాయక్ అన్నారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్ - బీఎంఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఏరియాలోని ఆర్‌సీమెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్‌లో సెంట్రల్ వర్క్‌షాప్, కొత్తగూడెం యూనియన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. భోపాల్‌లో గొప్ప మేధావి, జీవితం కార్మికులకై పరిత్యాగం చేసిన స్వర్గీయ దత్తోపంత్ ఠెగ్డే స్థాపించారని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జన్మదినం న స్థాపించారని అన్నారు. దేశంలోని ఇతర యూనియన్లు మాదిరిగా, ఇది ఏ యూనియన్ చీలిక కారణంగా ఏర్పడలేదని, కానీ ఒక భావజాల కార్మికుల సమిష్టి కృషి ఫలితంగా దేశంలో ఏర్పడ్డ అతి పెద్ద కార్మిక సంస్థ అని అన్నారు. 1996లో 31 లక్షల 17 వేల 324 సభ్యత్వంతో, భారతీయ మజ్దూర్ సంఘ్ భారతదేశంలో అతిపెద్ద కార్మిక సంస్థ హోదాను పొందిందని అన్నారు. పవన్‌కుమార్, మొగిలిపాక రవి, దాసరి శ్రీనివాస్, ఇనుపనూరి నాగేశ్వరరావు, నిర్మల, అల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో డబుల్ 'డ్రా'మాలు

- తొమ్మిదేళ్లుగా కొనసాగుతున్న ఇళ్ల నిర్మాణం
- రైల్వే నిర్వాసితులకు ఎప్పుడు న్యాయం చేస్తారు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెం, జూలై 23 – ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని పాత కొత్తగూడెంలో నిర్మాణానికి తలపెట్టిన సుమారు 830 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం ఆయన పార్టీ శ్రేణులతోకలిసి పాత కొత్తగూడెంలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... అధికార బీఆర్ఎస్ నాయకులు 9 సంవత్సరాల క్రితం అట్టహాసంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు శంకుస్థాపనలు చేసి హడావిడి చేసి సుమారు 830 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు శంకుస్థాపనలు చేసి హడావిడి చేసి సుమారు 830 ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పి హంగూ, ఆర్భాటం చేసిన అధికార పార్టీ 9 సంవత్సరాలు కావస్తున్నా 100 ఇళ్ల నిర్మాణం కూడా చేపట్టలేకపోయిందని ఆరోపించారు. అసలు ఇళ్ల నిర్మాణమే పూర్తికాని వాటికి డ్రా సిస్టం పేరుతో నాటకాలు ఆడి పేద ప్రజల నుంచి అధికార పార్టీకి చెందిన నాయకులు లక్షలు రూపాయలు వసూలు చేశారని విమర్శించారు. కేవలం ఎన్నికలు సమీపిసున్నాయనే ఒకే ఒక కారణంతో పేదలకు ఇళ్లు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వనమా కలరింగ్ ఇచ్చారని అన్నారు. డబుల్‌బెడ్‌రూం ప్రతిపాదిత ప్రాంతంలో పూర్తిస్థాయి ఇళ్ల నిర్మాణం జరగడానికి సుమారు సంవత్సరంన్నర సమయం పడుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, శనిగరపు నిరంజన్‌కుమార్, గుడివాడ రాజేందర్, జర్పుల కల్యాణ్, గుగులోత్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో ఖాళీగా ఉన్న జేఈ (ఈఅండ్ఎం) పోస్టుల భర్తీ కోసం రాత పరీక్ష

కొత్తగూడెం, జూలై 23 – ప్రభాతవార్త:

సింగరేని సంస్థలో ఖాళీగా ఉన్న 14 జేఈ (ఈఅండ్ఎం) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం స్థానిక మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. ఈ రాత పరీక్షకు అర్హులైన 10 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సీసీ కెమేరాల నిఘా మధ్య నిర్వహించారు. జీఎం పర్సనల్ బసవయ్య పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరిశీలించి పలు సూచనలు చేశారు. దళారులను నమ్మి అభ్యర్థులు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం విజిలెన్స్ వీఎన్‌వీఎస్ఆర్ శాస్త్రీ, డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, పి.వేణుగోపాలరావు, ఎస్‌వోటు జీఎం సెక్యూరిటీ వేణుమాధవ్, డీవైపీఎం నాగేశ్వరరావు, సీనియర్ పీవో సంతోష్‌కుమార్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, జులై 23 ః

పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ నందు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. పినపాక నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిపేలా ప్రజాప్రతినిధులు, నాయకులు వివరించాలన్నారు. సంక్షేమం, అభివృద్ధిపై ఇంటింటా అభివృద్ధి చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం అన్నారు. ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, బొలిశెట్టి నవీన్, రాంరెడ్డి, కోటేశ్వరరావు, వట్టం రాంబాబు, కృష్ణ, కీసర శ్రీనివాసరెడ్డి, బి.వీరభద్రయ్య, యూసఫ్ షరీఫ్, కాపా శివాజీ, కలగూర శంకర్, యాదగిరిగౌడ్, నవీన్‌బాబు, నూకారపు రమేష్, ఏనిక ప్రసాద్, సీహెచ్ అశోక్, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, రమణ, కిట్టు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

- హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు



కొత్తగూడెం, జూలై 23 – ప్రభాతవార్త:

డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెంలో ఆయన ఆదివారం పర్యటించారు. రానున్న రోజుల్లో మరింత మందికి అందించనున్నట్లు చెప్పారు. స్థానిక కొత్తగూడెంలోని జనహిత కార్యాలయంలో పది మంది వికలాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని మండలాల వారీగా పది మంది వికలాంగులను ఎంపిక చేసి వారికి ట్రై సైకిళ్లను అందించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఇంకా ఎవరికైనా అవసరం ఉన్న వారికి అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో ఉత్తరానక్షత్ర మాస పూజలు

పాల్వంచ, జూలై 23 – ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో అ య్యప్పస్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరానక్షత్రం సందర్భంగా ఘనంగా మాస పూజలను నిర్వహించారు. ఆదివారం దేవాలయం పూజారి బృందావనం నర్సింహామూర్తి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు చేశారు. మహాభిషేకం, గణపతిహోమం, అలంకరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాలతో పాటు కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఏఎస్పీ పరితోష్ పంకజ్



భద్రాచలం ప్రభాతవార్త:

గోదావరి బేసిన్ ఎగువ పరివాహక ప్రాంతాలలో వర్షాల కారణంగా, గోదావరి నదికి వరద వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ పరితోష్ పకంజ్ ఐపిఎస్ తెలియజేశారు. ఒక వేళ గోదావరి వరద పెరిగితే లోతట్టు ప్రాంతాల ప్రజలు పోలీసు సిబ్బందికి సహకరించి దగ్గరలోని పునరావాస కేంద్రాలకు వెళ్లవలసిందిగా కోరారు.

భద్రాచలంలో కరకట్ట, రెడ్డి సత్రం వైపు ప్రజలు వేళ్ల వద్దని కోరారు. జాలరులు, చేపల వేట చేసే వారు గోదావరిలో, నిండుగా ప్రవహిస్తున్న వాగులలో, కుంటలు, చెరువులలోకి చేపల వేటకు వెళ్లవద్దని కోరారు. ఏదైనా సహాయం కావాలంటే డయల్ 100కు ఫోన్ చేయగలరని, పోలీసు శాఖ ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని వారు తెలియజేశారు.



## నేడు గ్రీవెన్స్‌డే.. అధికారులు సకాలంలో హాజరుకావాలి

**కొత్తగూడెం, జూలై 23 – ప్రభాతవార్త:** సోమవారం ఐడీవోసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్‌డే నిర్వహించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు.

## మైనార్టీలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

**-మైనార్టీలకు రూ.1లక్ష ఆర్ధిక సహాయం**
**-ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**-కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పువ్వాడ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి అందజేస్తున్న విధంగానే అర్హులైన మైనార్టీ వర్గాల వారికి పూర్తి సబ్సిడీతో రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మైనార్టీల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు దివ్యాంగులకు సైతం రూ.వెయ్యి పెన్షన్ పెంచుతూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన దరిమిల నేడు మైనార్టీ వర్గానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని కులాలను మతాలను గౌరవిస్తూ రాష్ట్ర:లో అన్ని రవ్గాల వారికి సమానంగా సంక్షేమాన్ని అందిస్తున్నారని, మైనార్టీల వర్గాల వారి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చేప్పారు.




## ఖమ్మం టౌన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక







**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం టౌన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కమటం రఘు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 570 మంది సభ్యులు గల ఖమ్మం పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ 2023-25 సంవత్సరాలకు ఖమ్మం జిల్ల కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలలో 3 వర్గాలుగా మొదటి పానెల్స్ సిద్ధమైనప్పటికీ సమయం ముగిసే సమయానికి ఒకే ఒక్క పానెల్ మాత్రమే నామినేషన్స్ వేయడంతో కమఠం రఘు ప్యానల్ వారి పానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అధ్యక్షులు, ఎలక్షన్ కమిటీ సభ్యులు వేములూరి నాగరాజు దేవర ప్రకటించారు. అదేవిధంగా సెక్రటరీగా ఎస్‌కె.ఖాజా బాబా, ట్రెసురేర్‌గా నీరుడు తిరుపతిరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కమిటీ సభ్యులు, జిల్లా కోశాధికారి ఆర్.కె.బాబాయ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మారగని వెంకట్, 35 మంది సీనియర్, జూనియర్ ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు

**-ఖమ్మం నగరంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**
**-సుడా కార్యాలయంలో మొక్కలు నాటిన బచ్చు దంపతులు**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆశీస్సులతో, సంపూర్ణ సహకారంతో ఖమ్మం సుడా చైర్మన్‌గా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ ఖమ్మంను ప్రగతి పథంలో నిలుపుతున్న సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తొలుత చైర్మన్ దపంతులు బచ్చు విజయ్‌కుమార్, బచ్చు హిమబిందులు ఖమ్మం నగరంలోని దాసాంజనేయ స్వామి, గుంటుమల్లేశ్వర స్వామి దేవాలయంలోని శివాలయం, ఆంజనేయస్వామి, నరసింహస్వామి ఆలయం దేవాలయాలలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం ఖమ్మం జిల్లాలోని రఘునాదపాలెం మండలంలో మదర్ థెరిస్సా అనాధాశ్రమంలో అనాధ చిన్నారులకు ఖమ్మం నగరంలోని రెండవ డివిజన్ అధ్యక్షుడు నర్రా ఎల్లయ్య ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అన్నం సేవా ఫౌండేషన్‌లో అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా రాజ్యసభ సభ్యులు ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ సూచనల మేరకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(సుడా) కార్యాలయ ఆవరణలో సుడా చైర్మన్ దంపతులు మొక్కలు నాటారు. సుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. సుడా చైర్మన్ విజయ్‌కుమార్ జన్మదిన సంధ్భంగా పలువురు విజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చులు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మణిపూర్ ఘటనపై క్రైస్తవుల నిరసన ర్యాలీలో పాల్గొన్న నగర మేయర్




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం సిఎస్ఐ చర్చ్, క్రైస్తవ సంఘాలు, దోర్నకల్ బిషప్ విజయ పద్మారావుల ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణిపూరన రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు. అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలను కోల్పోయారని, చాలా మంది ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలపై ఆగత్యాలు మారణ హోమం, విధ్వంస కాండలు పాలుపడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మణిపూర్‌లో క్రైస్తవులకు జరుగుతున్న గొడవలపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అల్లర్లను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వం,న జడ్.సుధాకర్, తెలంగాణ క్రైస్తవ పాస్టర్స్ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత విద్యా స్ఫూర్తి ప్రదాత డా॥ బిఎస్ రావు

**లక్షలాది మంది విద్యార్థులకు వెలుగులు నింపిన శ్రీ చైతన్య శిల్పి శ్రీ చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డా॥ బిఎన్ రావు**
**సంస్మరణ సభలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్**



**ఖమ్మం, జూలై 23, ప్రభాతవార్త :** శ్రీ చైతన్య ఇండియా విద్యా సంస్థల ఫౌండర్, చైర్మన్ డా॥ బిఎస్ రావు స్ఫూర్తిదాయకులని ఆయన చూపిన మార్గం లక్షలాదిమంది విద్యార్థులలో వెలుగులు నింపాయని కోట్లాదిమంది విద్యా కుసుమాలకు ఆదర్శప్రాయులయ్యారని తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ కొనియాడారు. ఆదివారం ఖమ్మం నగరంలోని స్వర్ణ భారతి కమ్మవారి కళ్యాణ మండలంలో డా॥ బిఎస్ రావు సంస్మరణ నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ బిఎస్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ... డా॥ బిఎస్ రావు అకాల మరణం చాలా బాధాకరమని విద్యా వ్యవస్థలను మహోన్నత స్థాయికి తీసుకువెళ్ళడం ఆయనకే సాధ్యమైందని అన్నారు. చిన్నపాటి విద్యాసంస్థను నెలకొల్పి దేశవ్యాప్తంగా నలుదిక్కులా వందలాది స్కూళ్ళను, జూనియర్ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించి, లక్షలాది మంది విద్యార్థులకు వెలుగులు నింపారని కొనియాడారు.దేవ వ్యాప్తంగా శ్రీ చైతన్యను ఒక తిరుగులేని విద్యా శక్తిగా తయారు చేసిన రూపశిల్పి డా॥ బిఎస్ రావు అని అన్నారు. ఈ సంధ్బంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ... ఆశయ సాధన కోసం అనుక్షణం శ్రమిస్తూ, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలనే సంకల్పంతో డా॥ బిఎస్ రావు నిరంతరం శ్రమించారని అటువంటి మహోన్నతమైన వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలను ఒక దేవాలయంలా మార్పు చేశారని, అటువంటి మహనీయులు మాకు ఎప్పటికి స్ఫూర్తిదాయులని, కోట్లాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని కొనియాడారు. ఈ సందర్భంగా బారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల హృదయ్ స్కూల్ చైర్మన్ సాంబశివరెడ్డి, చింతనిప్పు రామకృష్ణ, చింత నిప్పు శ్రీదేవి, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల సీఈవో శ్రీనివాస్, కాలేజీ డీన్స్, ఏజీఎంఎస్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పాఠశాల డీన్స్, ఏజీఎంఎస్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ విప్ రేగాకు తేనీటి విందు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23:

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని ఎంసీ క్వార్టర్స్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర శ్రీనివాసరెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగాను కీసర శ్రీనివాసరెడ్డి సునీత దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, బొలిశెట్టి నవీన్,



రాంరెడ్డి, కోటేశ్వరరావు, వట్టం రాంబాబు, కృష్ణ, కీసర శ్రీనివాసరెడ్డి, బి.వీరభద్రయ్య, యూసఫ్ షరీఫ్, కాపా శివాజీ, కలగూర శంకర్, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేవరకు అండగా ఉంటాం

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :



పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభునయలు బి.అయోధ్యచారి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 రోజులుగా పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నిరసన ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మీ అండగా కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కార్మికుల పక్షాన పోరాడుతామని ఆయన తెలిపారు. జేఏసీ నాయకులు అక్కి నర్సింహారావు, గద్దల శ్రీనివాసరావు, కొడిశాల రాములు, ఉప్పుతల నర్సింహారావు, ఎండీ గౌస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో గౌడ కులస్తుల కోసం ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.1కోటి నిధులు ఇవ్వడం జరిగిందని, ఇందులో తొలి విడతగా రూ.25లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు.

## ఎంఎస్సీకెమిస్ట్రీ విద్యార్థినికి గౌతమీస్ఫూర్తి చేయూత

అశ్వాపురం,జూలై23,ప్రభాతవార్త.



కళ్యాణపురం పంచాయతీలోని రాయనపేట గ్రామం నిరుపేద కుటుంబానికిచెందిన కుంజా అనిత పంజాబ్ యూనివర్సిటీలో ఎంఎస్సీ కెమిస్ట్రీ చదివేందుకు అడ్మిషన్ మరియు సెమిస్టర్ ఫీజుల కొరకు ఎంతోమంది విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థికసాయం అందిస్తోన్న గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించింది.ఆమె అభ్యర్థనకు మన్నించిన ఫౌండేషన్‌సభ్యులు ఆదివారం గౌతమీనగర్‌లోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద విద్యార్థినికి 15వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె ఫౌండేషన్‌సభ్యులకు కృతజ్ఞతలు తెలిపింది.ఆమెకు నగదు అందజేసినవారిలో ఫౌండేషన్‌సభ్యులు కె సోమయ్య,ఎం ప్రదీప్ వున్నారు.

## రామాలయానికి బాణాల బ్రదర్స్1,11,116రూపాయలు విరాళం

అశ్వాపురం,జూలై23,ప్రభాతవార్త.



మొండికుంటలో నిర్మిస్తున్న రామాలయానికి అదేగ్రామానికి చెందిన బాణాల సత్తిరెడ్డి ఆయన కుమారుడు బుచ్చిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు అటవీశాఖ వైల్డ్‌లైఫ్ రేంజర్ బాణాల శ్రీనివాసరెడ్డి మరియు ఐటీసీ పేపర్‌బోర్డ్స్‌లో ఉద్యోగంచేస్తున్న బాణాల సతీష్‌రెడ్డి ఆదివారం ఆలయ నిర్మాణకమిటి సభ్యులకు 1,11,116రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆలయనిర్మాణ కమిటిసభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,బాణాల భద్రమ్మ,ఎడ్ల ప్రతాపరెడ్డి,తోట రాములు,మిట్టకంటి వెంకటరెడ్డి,వెంగళ బిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మా ఆస్తులను ధ్వంసం చేశారని ఫిర్యాదు

అశ్వాపురం,జూలై23,ప్రభాతవార్త.



మండల పరిధిలోని రామచంద్రాపురంలోవున్న శ్రీ వెంకటేశ్వర కోడిగుడ్ల అట్టల తయారీ ఫ్యాక్టరీలోకి ఆదివారం అదే గ్రామానికి చెందిన ఏనుగు కృష్ణారెడ్డి,కాకా అశోక్,కోమటిరెడ్డి వెంకట రెడ్డి,బద్దం వెంకటరెడ్డి, మొగిళ్ల పెదవీరారెడ్డి, మాసిరెడ్డి వెంకటరెడ్డి జేసీబీతో ఆవరణలోకి ప్రవేశించారని, ఫ్యాక్టరీలో అడ్డంగా జేసీబీతో కందకం తవ్వించారని ప్రశ్నించిన నన్ను మా సిబ్బందిని జేసీబీ తీసే గోతిలో నిన్ను పాతర పెడతామని బెదిరించినట్లు ఐటీసీ పిఎస్‌పిడిలో ఉద్యోగంచేస్తున్న కనకమేడల హరిప్రసాద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ఫ్యాక్టరీలో కందకం తవ్విన ప్రాంతాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## పండ్ల తోటలకు ఆర్థిక సాయం

రాయపర్తి, జూలై 23, ప్రభాతవార్త

పండ్ల తోటలకు ఆర్థిక సాయం ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులకు పండ్ల తోటలకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు నెలాఖరులోగా లబ్ధిదారుల గుర్తింపు జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ.కిషన్‌నాయక్ అన్నారు. ఉపాధిహామీ పథకం కింద పండ్ల తోటల సాగు జాబ్ కార్డు కలగిన ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులు అర్హులన్నారు. నీటి వసతి తప్పనిసరి. ఐదు ఎకరాల లోపు మామిడి, నిమ్మ, బత్తాయి, జామ, ఆయిల్‌ఫామ్, మునగ, సపోట, నేరేడు అప్పిల్, బైర్ దానిమ్మ అర ఎకరం డ్రాగన్ ఫ్రూట్ గట్ల మీద నేరేడు, కొబ్బరి, వాక్కాయ, సీతాఫలం, చింత మీ సమీప గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, వ్యవసాయ విస్తరణ అధికారి, మండల పంచాయతీ అధికారి మండల ఈజీఎస్ ఏపివో తదితర అధికారులను సంప్రదించి పండ్ల తోటల పెంపకానికి రాయితీని పొందుటకు నెలాఖరు లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

**-బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దుంపేటి నాగరాజు**

పరకాల, జూలై 23, ప్రభాతవార్త



స్వరాజ్యం నా జన్మహక్కు అన్న నినాదంతో దేశ ప్రజల్లో జాతీయ వాదాన్ని పెంపొందించిన మహోన్నత వ్యక్తి బాలగంగాధర్‌తిలక్ అని బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు బాలగంగాధర్‌తిలక్ చంద్రశేఖర్, అజాద్ జయంతి ఉత్సవాలను ఆదివారం బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అమరదామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాలు, ప్రజల్లో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపడంలో వారు చేసిన కృషిని మరువలేనివని అన్నారు. ఆంగ్లేయుల పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు బాలగంగాధర్‌తిలక్, చంద్రశేఖర్ ఆజాద్‌లు ఎంతో కృషి చేశారని, మరాఠ, కేసరి పత్రికలను సంపాదకుడిగా తన కథనాలతో తికల్ ప్రజలను చైతన్యపరచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల 8వ వార్డు కౌన్సిలర్ అడప రాము, టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు పసుల భద్రయ్య, పరకాల మండల యూత్ అధ్యక్షులు శతరాజు సనత్, వార్డు అధ్యక్షులు బొట్ల నరేష్, అవినాష్‌గౌడ్, బండారి రాజు, కిషోర్, సోషల్ మీడియా ఇంచార్జి రాఘవ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో లేకుంటే చర్యలు తప్పవు

**- సిఐ జూపల్లి వెంకటరత్నం**

పరకాల, జూలై 23, ప్రభాతవార్త

చెడు అలవాట్లకు స్వస్తిచెప్పి సత్ప్రవర్తనతో ఉండాలని ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పరకాల సిఐ జూపల్లి వెంకటరత్నం రౌడీషీటర్లను హెచ్చరించారు. ఆదివారం పరకాల, నడికూడ మండలాల పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వివిధ కారణాలు, నేర ప్రవృత్తి కారనంగా, నేరస్వభావంతో చెడు నడక గలిగిన వారిగా గుర్తించి కేసులు నమోదు తీరుపై పోలీస్‌స్టేషన్‌లో రౌటీ సీట్‌లు తెరవడం జరిగిందన్నారు. షీట్ ఓపెన్ చేసిన కారణంగా మీపైన మీ కదలికలపైన పోలీస్ నిఘా ఉంటుందని తనికీలు, పరిశీలన ఉంటుందని వారికి వివరించారు. రౌటీ షీట్ ఓపెన్ చేసిన తర్వాత పోలీస్ నిఘాలో తిరిగి నేరాలలో పాల్గొనడం, నేర ప్రవృత్తి, స్వభావాన్ని విడిచి సత్ప్రవర్తన కలిగి ఉన్నట్లు నిర్ధారణకు వచ్చిన తర్వాత మీపై రౌడీ షీట్ తీసివేసేందుకు అవకాశం ఉందని ఆయన హితువు చెప్పారు. ఎక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డా చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఎస్ఐలు ప్రశాంత్‌బాబు, శివకృష్ణ, హరి, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



## హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



*గార్ల, జులై23 ప్రభాతవార్త:*

మాయమాటలతో కాలయాపన చేయకుండా తక్షణమే పాఖాలయేటిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రేస్‌పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, నాయకులు గుండా వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిడ్జినిర్మాణం చేపట్టాలని కాంగ్రేస్ పార్టి మండలకమిటి ఆద్వర్యంలో చెక్‌డ్యాంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు మన తెలంగాణచ రాష్ట్రంలో మననిధులు మన సమస్యలు మనమే పరిష్కరించుకోవడం ఇది ప్రజాపరిపాలన అని మాయమాలు చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలగోడు పట్టడం లేదా అన్ని ప్రశ్నించారు. 9సంవత్సరాల కాలం నుండి నిర్మాణం చేపడుతామని ప్రతియేటా మాయమాటలతో కాలంవెల్లబుచ్చుతుందన్నారు. ప్రతియేటా వానాకాలంలో చెక్‌డ్యాం మీదుగా వరదనీరు ప్రవహించడంతో రాంపురం, మద్దివంచ పంచాయితీల గ్రామాలు మండలకేంద్రానికి సరియైన రహదారి మార్గం లేక అనేక అవస్థలను ఎదుర్కోంటున్నారని, అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్తుల అవస్థలు మరిచెప్పనక్కలేదని ఆవేధన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ది చేశానని ఎమ్మెల్యే హరిప్రియనాయక్ గొప్పలు చెప్పుకుంటున్నారు, ఇదేనా అభివృద్ది ఎక్కడ జరిగింది అభివృద్ది మండలంలో ప్రధాన సమస్యగా యేండ్ల తరబడి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ధీనావస్థలు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టని యెడలా దశలవారిగా పార్టి ఆద్వర్యంలో ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు శంషాద్‌బేగం, ఎంపిటిసి2 పసుపులేటి సుజాత రామారావు, బాపనపల్లి సుందర్, పోలంపల్లి భిక్షపతి, దీకొండరాము, గుగులోత్ హరి, ఎర్రగడ్డ శ్రీనివాస్, జగదీష్, ఎల్లంకి సాయికుమార్, గోసు నగేష్, పిల్లలమర్రి వీరస్వామి, తదితరులున్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి



*గార్ల, జులై23 ప్రభాతవార్త:*

మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలను అర్ధనగ్నంగా వీధుల్లో ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన అడవి మానవమృగాలను కఠినంగా శిక్షించాలని తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు డిమాండ్ చేశారు. మహిళలు, గిరిజన, దళిత ప్రజలపై దాఢులు చేసేవారిపై ఉదాసీన వైఖరి అవలంభించడం దేశసార్వభౌమ అధికారానికి ప్రమాదకరమన్నారు. సంఘవిద్రోహులను, అసాంఘికశక్తులు పట్ల కఠినంగా వ్యవహరించి వెంటనే శిక్షించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు. ఈసంఘటనకు నైతికబాధ్యత వహించి రాష్ట్రముఖ్యమంత్రి, హోంశాఖమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జాప్యంచేయక వెంటనే నిందితులను కఠినంగా శిక్షించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్దం:** మహిళలపై అత్యాచారం ఘఠన జరిగి 2నెలలు గడుస్తున్నా ప్రపంచానికి తెలియకుండా అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం దుర్మార్గమైన చర్యని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ అన్నారు. మద్దివంచ గ్రామంలో పార్టి ఆద్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దం చేసి మాట్లాడుతు అడవిప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజన తెగజాతుల మద్య విద్వేషపూరిత ఘర్ణలను పెంచిపోషిస్తుండటంతో ఘర్షణ వాతావరణంలో వందలాది మంది ప్రాణాలు పోతున్నా, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా రక్షించడంలో అధికార పాలనయంత్రాంగం విఫలమవుతుందని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిచ్చు, సతీష్, నాగరాజు, ఆకాష్, వినూష, శ్రీధర్, తదితరులున్నారు.

## మణిపూర్ సంఘటన దురదుష్టకరం




*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

మణిపూర్ ప్రజలకు అండగా ఉంటామని డోర్నకల్ బిషప్ కె.పద్మారావు తెలిపారు. మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు, మహిళలపై అత్యాచారాలు, ఆపై హత్యలు అనేక చర్చీల కూల్చివేయడం చాలా అన్యాయమన్నారు. ఇటువంటి ధారుణాలకుపాల్పడిన దోషులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సీఎస్ఐ డోర్నకల్ బిషప్ పద్మారావు, విజయకుమారి ఆదేశంతో స్థానిక సీఎస్ఐ చర్చిల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీని నిర్వహించారు. మణిపూర్ ప్రజల కోసం వారు పడుతున్న బాధలు, అనారోగ్య సమస్యలు ఆహారలేమి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇల్లెందు డివిజన్ స్థాయిలో ఉన్న సీఎస్ఐ చర్చీల నుంచి విరాళాలు సేకరించి పంపనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఫాదర్లు నిస్సి పాల్, నిట్ట సుధాకర్, గ్రూప్ సెక్రటరీ అగస్టీన్ ప్రేమ్‌రాజ్, సెక్రటరీ ఏసురత్నం, అబ్బూరి సునీల్, సాల్మన్‌రావు, సంద ప్రవీణ్, నవీన్, క్రాంతి పాల్గొన్నారు.

## 27న చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిస్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 27న జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఛలో కలెక్టరేట్‌కు కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కొక్కు సారంగపాణి, దుబాకుల ప్రసాద్, ఎస్‌కే యాకూబ్‌షావలి, బానోత్ రాంసింగ్, జటంగి వెంకన్నలు కోరారు. పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెల 19వ రోజుకు చేరినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. 22న మంత్రి దయాకరరావు చర్చలు జరిపినా ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేక పోయారని, సమ్మెను కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తొగర సామేల్, రామిశెట్టి నరసింహారావు, రామల్ల మోహన్‌రావు, రాధాకృష్ణ, లక్ష్మణ్, విజయ్, కిశోర్, గోపి, కిరణ్, తిరుపతి, వంశీ, మొగిలి, సర్వేశ్, శ్రీను, కోటి పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనకు ప్రధాని బాధ్యత వహించాలి

### -అసమర్ధ ప్రధాని మోడీ రాజీనామా చేయాలి

*మోత్కూరు, ప్రభాతవార్త :*

మణిపూర్‌లో కృత్రిమ ఘర్షణలు చేలరేగి ఆరని మంటలలో కాలుతుంటే ఏమి పట్టనట్లు నీరో చక్రవర్తి లాగా మోడీ వ్యవహరిస్తూ మనుషుల మధ్య మతాల మధ్య చిచ్చు రాజేసి దేశాన్ని అస్థిరతకు గురి చేసి కేంద్రప్రభుత్వం మత రాజకీయంతో పబ్బం గడుపుతుందని ఆరోపించారు. సున్నిత అంశం అయిన యూనిఫాం సివిల్‌కోడ్ బలవంతంగా అమలు చేయాలని భావిస్తున్న ఈ సందర్భంలో ఈ అల్లర్లు లేవడం దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని, చిన్న రాష్ట్రం అయినా మణిపూర్‌లోనే అరికట్టలేకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు చెలరేగితే నీ అసమర్ధ కేంద్ర ప్రభుత్వం ఆపుతుందా ..? అల్లర్లు సృష్టించాలి మైనార్టీలను బూచిగా చూపించాలి .. ఓట్లు దండుకోవాలని మోడీ భావిస్తున్నారని ఆరోపించారు. ఈ రాజకీయ అనాగరికతతో ఇదే విధంగా చూస్తూ పోతే దేశం ప్రమాదంలో నెట్టి వేయబడుతుందని, కాబట్టి రాజకీయం ఓట్లు పక్కన పెట్టి మణీపూర్‌లో శాంతిభద్రతలు కాపాడాలని హితవు పలికారు.

## మల్లారెడ్డి మృతికి అయిలయ్య సంతాపం

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

ఆత్మకూరు మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్ల మల్లారెడ్డి ఆదివారం మరణించగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయ్యిలయ్య పుల్ల మల్లారెడ్డి పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. పుల్ల మల్లారెడ్డి కుటుంబాన్ని ఓదార్చి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.




## విద్యుత్‌తో ఆటాలాడుట ప్రమాదం : జీఎం

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఉద్యోగులకు సూచన చేశారు. విద్యుత్తు వినియోగం చేసేటప్పుడు పొరపాట్లు వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యోగులందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి బట్టలతో తడిచేతులతో కరెంటు స్విచ్ ఆన్, ఆఫ్ చేయరాదని, విద్యుత్తు స్తంబాలకు వాడిన స్టే వైరును తాకరాదని, ఎర్త్ వైర్‌ను కట్ చేయరాదని, ఎర్త్ పిట్‌లను తొలగించరాదని, కాళ్లకు చెప్పులు వేసుకొని మాత్రమే విద్యుత్తు పరికరాలను ఉపయోగించాలని తెలిపారు. విద్యుత్తుతో పనిచేసే ఇస్త్రీ పెట్టె, ఎయిర్ కూలర్, రిఫ్రిజిరేటర్, మిక్సీ లాంటి మూడు పిన్నుల ఉండే ప్లగ్గు, సాకెట్లను వాడుతూ ఎర్త్ వైరును సరిగా అమర్చుకోవాలని, ఇంటిలో విద్యుత్తు సరఫరాల లోపం వచ్చినప్పుడు ఎలక్ట్రీషియన్ మాత్రమే రిపేరు చేయాలని సూచించారు. క్వార్టర్లలో కంపెనీ అమర్చిన వైరింగ్ మార్పులు చేర్పులు చేయరాదని, విద్యుత్తును, ఇందన వనరులను ఆదా చేసి సింగరేణి ప్రగతికి తోడ్పడాలని జీఎం కోరారు.

## మణిపూర్ సంఘటన అమానుషం



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

మణిపూర్‌లో ఆదివాసీ తెగ అయిన కుకి తెగకు చెందిన ఆదివాసీ మహిళలపై జరిగిన దుర్ఘటనను ఆదివాసీ జేఏసీ ఖండిస్తుందని జేసీ నియోజకవర్గ కన్వీనర్ ఈసం నరసింహారావుదొర తెలిపారు. ఇల్లెందులో ఆయన ఆదివారం మాట్లాడుతూ ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన, హక్కులు, చట్టాలు, ఎన్నో ఉన్నా, అవి అమలుకు నోచుకోక దుర్బర జీవితాలు అనుభవిస్తున్నారని, ఆదివాసీలపై ఇలాంటి మణిపూర్ సంఘటనలు వెలుగులోకి రానివి కొకొల్లలు ఉన్నాయన్నారు. ఇకనైనా పాలక ప్రభుతావ్వలు కళ్లు తెరిచి అమాయకులైన ఆదివాసీలను చట్టాలను, కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేసీ కో కన్వీనర్ చింత ఉపేందర్, వట్టం కన్నయ్య, ఈసాల రామచంద్రు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి వీరభద్రం, మండల అధ్యక్షుడు సువర్ణపాక రామారావు, సనప గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ సమరభేరి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేసీఆర్ ప్రభుత్వంపై బీజేపీ నేటి నుంచి సమరభేరి నిర్వహిస్తుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జి.రాంచందర్‌నాయక్ తెలిపారు. ఆయన ఆదివారం ఇల్లెందులో మాట్లాడుతూ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపుతో అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేజీటూ పీసీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పి సొంత మనవడిని సర్కారు బడులకు కాకుండా ప్రవేటులో చదివించి, సర్కారు బడులపై దౌర్భాగ్యపు స్థితి చెప్పే దాకా సోయిలేని సిగ్గుమాలిన ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో ఉద్యమాల ఘనత సంతరించుకున్న తెలంగాణకు ఈ కచరా పాలన అవసరమా అన్నారు. ఈనెల 25 నుంచి ప్రజావ్యతిరేక దొర పాలనను పారదోలడం కోసం ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు, పికెటింగులు, నర్వహించేందుకు బీజేపీ పిలుపునిచ్చిందన్నారు.

## గీతవృత్తి సంక్షేమం కోసం కార్మికులు ఉద్యమించాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

గీతాకార్మిక సంక్షేమం కోసం వృత్తిని కాపాడుకోవడం కోసం గీతాకార్మికులందరూ ఉద్యమించాలని గీత పనివార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం మోత్కూరు మండల కేంద్రంలోని మోత్కూరు కేఆర్ భవన్‌లో గీతా పనివార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 15 మండలాల నుండి కౌన్సిల్ సభ్యుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పనివార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ పాల్గొని కే.ఆర్.భవన్ ముందు ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ధర్మభిక్షం గీతా పనివార్ల సంఘం స్థాపించిన నాటి నుండి నేటి వరకు గీతా కార్మికుల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తూ సొసైటీల ఏర్పాటుకు నిర్విరామంగా కృషి చేశారని అన్నారు. గీతా కార్మికులందరూ కుల వృత్తిని కాపాడుకోవడం కోసం కార్మికులందరూ ఉద్యమించాలని ఆయన కోరారు. అటు సొసైటీకి 5 ఎకరాల నుండి 10 ఎకరాల వరకు భూమిని కేటాయించాలని తాటి చెట్టుపై నుండి పడిన మరణించిన కార్మికుడికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వృత్తి పెన్షన్‌ను రూ.2వేల నుండి రూ.5వేలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. గీతా కార్మికుల సంక్షేమ సమస్యలపై నిర్విరామంగా కార్మికులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గీతా పనివార్ల సంఘానికి కూడా ప్రభుత్వానికి ఎంతో కొంత పన్ను చెల్లించే విధానం ఉండాలని దానితో గీత కార్మికుల కోసం పోరాటం చేయడానికి ప్రభుత్వం హక్కు ఉంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి జానాల దామోదర్‌రెడ్డి, బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు హరిశ్చంద్ర, ఉప్పల ముత్యాలు, హైలు సత్తయ్య, జిల్లా గీతా పనివార్ల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభు, యాదయ్య, గాజుల యాదగిరి, సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు అన్నెపు వెంకట్, కొలుకర మల్లేశం, నానగోరి మాణిక్యం,మెరుకు మల్లేశం, ఎల్లంకి మహేష్, కౌన్సిల్ సభ్యులు బోడ సుధర్శన్, భీమగాని నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ అంశం ఉసెత్తకపోవడం శోచనీయం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం మండల అద్యక్షుడు మందుల పరుశురాములు అద్యక్షతన జరగగా ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ పాల్గొని మాట్లాడుతూ .. ఈ వర్షాకాలం పార్లమెంట్ సమావేశాలలోనే ఏబీసీడీ వర్గీకరణ చట్టబద్దత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బిజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చట్టబద్ధ కల్పిస్తానని చెప్పి 9 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు వర్గీకరణ అంశంపై మాట్లాడకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి మాదిగలపై చిత్తశుద్ధి ఉంటే వర్షాకాల పార్లమెంట్ సమావేశంలోనే ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కుమ్మరికుంట్ల గణేష్, ఎమ్మెఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కొంపెల్లి వెంకటేష్, మండల సీనియర్ నాయకులు పంది రవీందర్, ఉపేందర్, నరసింహా, శ్రీను, రామచందర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో చంద్రశేఖర్ ఆజాద్ జయంతి



భువనగిరి, ప్రభాతవార్త :

దేశభక్తుడు, స్వతంత్ర్య సమరయోధుడు, ఆంగ్లేయులను దేశం నుండి తరిమి ఒకట్టి భారతీయుల్లో స్వతంత్రోద్యమ అగ్ని జ్వాలలను రగిలింపచేసి దేశభక్తిని భారత జాతి నరనరాల్లో ఇనుముడింపజేసిన భారతమాత ముద్దుబిడ్డ చంద్రశేఖర్ ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని జిల్లా గ్రంధాలయ కార్యాలయంలో చైర్మన్ డా.జడల అమరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రచ్చ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, పట్టణ యూత్ అధ్యక్షులు పెంట సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వు- చేతిలో కర్ర చిప్పతో కార్మికుల నిరసన



అశ్వారావుపేట రూరల్, జూలై 23 ప్రభాతవార్త:

పలు డిమాండ్‌ల సాధనకై గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 18వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో కార్మికులు చెవిలో పువ్వు- చేతిలో కర్ర, చిప్పతో విన్నూత్నరీతిలో తమ నిరసనను తెలియజేశారు. సమ్మె శిబిరాన్ని ఆదివారం గ్రామ పంచాయతీ జెఎసి జిల్లా నాయకులు యూసఫ్, కిషోర్‌లు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాద్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ పాలకులు జిపి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మిఉల సమస్యల పట్ల స్పందించి చర్చలకు పిలవాలని కోరారు. జరుగుతున్న సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తే సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకూ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి వెంకటప్పయ్య, కేసుపాక నర్సింహారావు, మట్లకుంట కామేశ్వరావు, మూల అప్పన్న, ముత్తారావు, ఆరేపల్లి నాగేంద్రరావు, కట్ట శ్రీను, నాగమణి, రాము, రాధాకృష్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పాడి ఆవును దాని చేసిన కుమారులు



భువనగిరి, ప్రభాతవార్త :

జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దుంబాల ప్రతాపరెడ్డి, ఆయన భార్య దుంబాల రంగమ్మల జ్ఞాపకార్థం ఆయన వారసులు దుంబాలు ప్రతాపరెడ్డి, దుంబాల శ్రీనివాసరెడ్డి, మ్యాక శశికళలు ఆదివారం భువనగిరి మండలం రాయగిరిలోని సహృదయ అనాథ ఆశ్రమానికి పాడి ఆవును దూడతో సహా దానం చేశారు. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ .. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆయన కుమారులు, కూతురు రూ.40వేల విలువ చేసే పాడి ఆవును ఆశ్రమానికి దానం చేయడం గొప్ప విషయమని అన్నారు. ఆశ్రమానికి దాతలు చేసిన సహకారంను ఆశ్రమ నిర్వహకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆశ్రమంలోని సుమారు 55 మంది వృద్ధులకు పౌష్టికాహారం అందించాలని దాతలు చేసే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు నాలుగు లీటర్‌ల పాలను ఇచ్చే పాడి ఆవును దానం చేయడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దుంబాల రంగమ్మ ప్రతాప్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ దుంబాల ప్రతాప్‌రెడ్డి, సభ్యులు దంబాల రత్న, తోటకూరి సత్తిరెడ్డి, కల్వకోట గోపిచారి, చాకలి రాజు, మల్లయ్య, గణేష్, సహృదయ అనాథ ఆశ్రమం నిర్వహకులు యాకూబ్‌భీ చోటూ, అఖీమ్, సహృదయ అనాథ ఆశ్రమంలోని వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మతోన్మాద ఉన్మాదానికి బలైన మణిపూర్ ఘటనకు కేంద్రమే బాద్యత వహించాలని, ఈ ఘటన ప్రతి భారతీయుడిని కణచి వేసిందని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మకూరు(ఎం) మండల ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మణిపూర్ ఘటనకు నిరసన తెలిపిన అనంతరం మాట్లాడుతూ .. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి ఎక్కడ చూసినా మత ఘర్షణలు, దళితులపై, మైనార్టీలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు ఎక్కువ అయ్యాయని, బిజేపీ తన మతోన్మాద విధానాలతో మణిపూర్‌లోకులాల మధ్య, జాతుల మధ్య చిచ్చు పెట్టి ఒక వర్గం వారు మరొక వర్గం వారిని కించ పరిచేలా రెచ్చగొట్టారని అన్నారు.




## కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం:సిపిఐ



దమ్మపేట, జూలై 23 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికులకు న్యాయం జరిగేంతవరకూ పోరాటం ఆగదని సిపిఐ మండల కార్యదర్శి షేక్ దస్తగిరి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు పలు డిమాండ్‌ల సాధనకై తలపెట్టిన సమ్మె 18వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో శిబిరం వద్ద ఆయన మాట్లాడుతూ నిత్యం గ్రామాలలో పారిశుద్యానికి పాటుపడుతున్న పంచాయతీ కార్మికుల హక్కులను తీర్చడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే సిపిఐ పార్టీ, జెఎసి నాయకత్వం, ఎఐటియుసి చూస్తూ ఊరుకోదని ఈ క్రమంలో ఈనెల 27న జిల్లా కేంద్రం కొత్తగూడెంలో కలెక్టరేట్ ముట్టడిని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, సంకుపాక ధర్మ, తంగెళ్ళమూడి శివకృష్ణ, కార్మిక సంఘ నాయకులు పందేటి చెన్నారావు, గంగాధర వీర రాఘవులు, బసవయ్య, రాంబాబు, ప్రభాకర్, సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ మోడీ రాజీనామా చేయాలి




దమ్మపేట, జూలై 23 ప్రభాతవార్త:

మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడి రాజీనామా చేయాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) పాల్వంచ డివిజన్ అధ్యక్షుడు కాక వెంకటేష్ డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనపై దమ్మపేటలో నిరసన తెలియజేస్తూ మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఈ చర్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆ రాష్ట్రంలో మూడు నెలలుగా కుకీలకు, మైతిలకు మద్య వివాదం మోడీ అసమర్ధత పాలనకు నిదర్శమన్నారు. ఈ సంఘటన భారత్ సిగ్గుతో తలదించుకునే సంఘటనగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బొగ్గం రాజులు, రాము, మల్లిఖార్జున, నాగేశ్వరావు, లక్ష్మడు, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫిలీం, టీవీ డ్యాన్సర్ అసోసియేషన్ కమిటీ మెంబర్‌గా భరత్‌కుమార్

భువనగిరి, ప్రభాతవార్త :

భువనగిరి పట్టణంకు చెందిన ప్రముఖ డ్యాన్సర్ నమిలే భరత్‌కుమార్ తెలుగు ఫిలీం అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్ అసోసియేషన్ కమిటీ మెంబర్‌గా ఎన్నికయ్యారు. సినిమా ఇండస్ట్రీలో మరిన్ని పదవులు అలంకరించి మంచి భవిష్యత్తును కలగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో రాణించి భువనగిరికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ర్యాకింగ్ డ్యాన్స్ గౌరవ అధ్యక్షులు సున్నం నరసింహా, శ్రీనివాస్ (క్లాసికల్), ఉమేష్, నరేష్, స్వామిలు ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.




# గంగారం గోస పట్టించుకోరా..?

## -రహదారిపైనే వరదనీరు..

## -కార్యదర్శి విధులు నిర్వహిస్తున్నారా..?

కారేపల్లి, ప్రభాతవార్త,జూలై 23

నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల ఉదాసీనం వెరసి ఎటు చూసిన చెత్త చెదారం మురికినీరుతో కాలువ రోడ్లపై పారుతున్న మురికినీరు. దోమలకు ఆవాసంగా మారుతున్న పరిసరాలు.. మా పంచాయతీ పనితీరు అధ్వాన్నంగా ఉందని మా గోస పటి ్టంచుకోవాలని స్తానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరుకు నిదర్శనం గంగారం తండా పంచాయతీ.. పారిశుధ్యంపై పర్యవేక్షించి మెరుగు పర్చాల్సిన పంచాయతీ కార్యదర్శి విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని స్తానికుల ఆరోపణ. దీనికి తోడు సర్పంచ్ స్వతహాగా నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం చేస్తుండంతో పంచాయతీ పనితీరు అధ్వాన్నంగా మారింది. దీనికి సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి.. నూతనంగా ఏర్పాటైన గంగారం తండా పంచాయతీలో ప్రధానంగా రెండు జిల్లాలు, రెండు మండలాల మధ్య సుమారు 150 కుటుంబాలు నివసిస్తు ఉంటారు.



మహబూబాబాద్ జిల్లా పోచారం పంచాయతీలో 20 కుటుంబాలు, సింగరేణి మండలం గంగారం తండాలో 150 కుటుంబాలు నివసిస్తూ ఉంటారు. పంచాయతీలో ప్రధాన సిసి రహదారి మార్గంలో డ్రైనేజి లేకపోవడంతో పంచాయతీ ఒక పక్క సైడ్ కాల్వలను ఏర్పాటుచేసి మురికినీరును పంపిస్తున్నారు. అయితే ఈ రహదారి మార్గంలో పలు కుటుంబాల వారు రోడ్డుకంటే ఎక్కువ బాగంలో మట్టిని పోయడంతో ఇళ్లలోని మురికీనీరు, వర్షపునీరు సిసి రహదారిపై నిలిచిపోయి చెరువును తలపిస్తుంది. ఈ మార్గంలోనే ప్రజలు, వాహనదారులు, అనునిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. అయితే విధుల నిర్వహణలో పంచాయతీ పాలక వర్గం పూర్తిగా విపలం కావడంతో స్థానికులు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కోంటున్నారు. దోమలకు నిలయాలుగా మారిన పరిసరాలు, రహదారిపై



వరద నీరు ఉన్న పంచాయతీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు స్తానికులు ఆరోపిస్తున్నారు వాస్తవానికి పంచాయతీ కార్యదర్శి విధుల నిర్వహణలో రహదారి పక్కన మట్టిని తొలగించి పంచాయతీ ట్రాక్టర్ ద్వారా వరద నీరు పోయే విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు కొనసాగితే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఇప్పటికైనా మండల పరిషత్ అధికారులు పంచాయతీలో సైడు కాల్వల ఏర్పాటుతో పాటు రహదారిపై ఎత్తుగా పోసిన మట్టిని తొలగించి నీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మోటార్‌సైకిల్ ర్యాలీని విజయవంతం చేయాలి

## అభివృద్ధికి ఎంఎల్‌ఏ విశేష కృషి

కారేపల్లి, ప్రభాతవార్త,జూలై 23

వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంఎల్‌ఏ లావుడా ్య రాములునాయక్ విశేష కృషి చేస్తున్నారని జిల్లా బిఆర్ఎస్ నాయకులు పోట్ల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉమాశంకర్ అధ్యక్షతన ముఖ్యనేతలు, ప్రజా ప్రతినిధుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐటి శాఖా మంత్రి కె టిఆర్ పుట్టినరోజు సందర్బంగా సోమవారం నిర్వహించాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి మండలం నుండి బారీ సంఖ్యలో ప్రజాప్రతినిదులు, నాయకులు మోటార్‌సైకిల్ ర్యాలీలో పాల్గొనాలని సూచించారు. ఎన్నికలు



సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటేందుకు కార్యకర్తలు ప్రతిష్టగా తీసుకోవాలని సూచించారు. వైరా నియోజకవర్గంలో సింగరేణి మండలంలో వివిధ అబివృద్ధి పనులకు బిఎంఎఫ్‌డి ఫండ్‌కింద సుమారు 5కోట్ల 80 లక్షలతో వివిధ అభివృద్ది పనులకు నిధులు మంజూరీ అయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, తోటకూరి పిచ్చయ్య, ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, నర్సింగ్ శ్రీనివాసరావు, ఈసాల నాగేశ్వరరావు, దారావత్ మంగీలాల్, వెంకటేశ్వర ఆలయచైర్మన్ అడ్డగోడ అయిలయ్య, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, బానోతురమేష్, మూడు జ్యోతి, ఎండి హనీఫ్, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, గుగులోతు పద్మామంగ్యానాయక్, బానోతు కుమార్, గుగులోతు సక్రు, బానోతు సంధ్యారాందాస్, బానోతు పద్మామోహన్, కురసం సత్యనారాయణ, బానోతు మారు సక్రు, భూక్యా విజయనాగేశ్వరరావు, జర్పల అచ్చు శాంతి, దేగల ఉపేందర్, మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, సుడిగాలి భిక్షమయ్య, నాగండ్ల సీతయ్య, భూక్యా రాంకిషోర్‌నాయక్, ఎర్రబెల్లిరఘు బానోతు వీరన్న (చక్రం), కోటి, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మాజీ ఎంఎల్‌ఏ విస్తృత పర్యటన

కారేపల్లి, ప్రభాతవార్త,జూలై 23

సింగరేణి మండలంలో ఆదివారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ విస్తృతంగా పర్యటించారు. విశ్వనాధపల్లిలో ఇటీవల మృతి చెందిన తాతానాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కారేపల్లి క్రాస్‌రోడ్‌లో ఇటీవల



మృతి చెందిన సిపిఎం కార్యకర్త భిక్షామ్రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. కారేపల్లిలోని కా ్యంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే సిఎం కెసిఆర్ ఆదర్శంగా నిలుసు ్తన్నారన్నారు. అదేవిధంగా తండ్రికి తగ్గ తనయుడిగా ఐటి శాఖా మంత్రి కెటిఆర్ అభివృది ్ధలో వివిధ ఐటి రంగాల కంపె నీలను ప్రోత్స హిస్తూ నేటి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తు న్నారన్నారు. కెటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించాలని కార్యకర్తలకు సూచిస్తూ వైరాలో జరిగే భారీ కార్యక్రమానికి తరలి రావాలన్నారు కారేపల్లి మండలం గుంపెల్లగూడెం, తులస్యా తండా, రావోజితండాల నుండి వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు మాజీ ఎంపిటిసి భూక్యా



సోమ్లా, వీరన్న, రాము ఆధ్వర్యంలో మదన్‌లాల్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి బిఆర్ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, రైతుబంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, హనుమకొండ రమేష్, జడల వసంత, ఎర్రబెల్లి శ్రీను, చందూనాయక్, దారావత్ వికాస్, జవ్వాజి శ్రీనివాసరావు, డంకెన రవీందర్, ఎస్‌కె గౌసుద్దీన్, తాతా వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, సర్దార్, గంగరబోయిన సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి జ్యోతిర్మయి ఫౌండేషన్ వితరణ



కారేపల్లి, ప్రభాతవార్త,జూలై 23

చీమలపాడు గ్యాస్ పేలుడు ఘటనలో ప్రమాదానికి గురైన ఆంగోతు కుమార్‌ను ఆదివారం జ్యోతిర్మయి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు గుగులోతు జ్యోతిర్మయి పరామర్శించి నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేసారు. కుటుంబసబ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఫౌండేషన్ తరపున తమ వంతు సహకారం ఎల్లపుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ జిల్లా ఇంచార్జి బానోతు బాలునాయక్, ఆ సంస్త సబ్యులు దాసనియా, ఉపేందర్ సింగ్, రఘు, షేక్ మజీద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై ఆదివాసి సంఘం నిరసన



కారేపల్లి, ప్రభాతవార్త,జూలై 23

మణిపూర్‌లో ఆదివాసీ గిరిజనులపై జరుగుతున్న అకృత్యాలను నిరసిస్తూ ఆదివారం సింగరేణి మండలం ఎర్రబోడు ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనచేసి ప్రధాని, మణిపూర్ సిఎంల దిష్టిబొమ్మలను దహనం చేసారు. ఈ సందర్బంగా గిరిజన సంఘ నేత దుగ్గి కృష్ణ మాట్లాడుతూ మణిపూర్‌లో బిజెపి దాని అనుబంధ సంస్త మతోన్మాద చర్యల పలితంగా ప్రజల మధ్య విభజన జరిగిన తెగల మధ్య దాడులు పెరిగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో వజ్జా రామారావు, కురసం శ్రీను, కౌసల్య, వీరస్వామి శేఖర్, బిక్షం, బాబు, సర్వేష్. పాప, లాలు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మారణహోమంపై రాష్ట్రపతి, ప్రధాన స్పందించాలి

వైరా,జులై23,ప్రభాతవార్త:

మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలపై అత్యాచారాలు, హత్యలు, నగ్నంగా ఊరేగింపులపై రాష్ట్రపతి, ప్రధాని వెంటనే స్పందించాలని మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో వైరాలో ప్రదర్శన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వందలాది సంఘటనలు జరిగాయని ప్రకటించారని, మైతే, కుకీ తెగలు మధ్య చిచ్చుపెట్టి మారణహోమంకు ప్రభుత్వం కారణమైందని, మహిళలపై జరుగుతున్న అకృత్యాలు వలన దేశం సిగ్గుపడుతుందని అన్నారు. నరేంద్రమోడీ మౌనం వీడి మణిపూర్ ప్రజలు ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, పారుపల్లి శ్రీనాథ్, మల్లెంపాటి ప్రసాద్, కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, బేగ్‌రోషన్, గుడిమెట్ల మోహన్‌రావు, తోట కృష్ణవేణి, సుగుణమ్మ, యనమద్ది రామకృష్ణ, పల్లెబోయిన కృష్ణ, అఫ్జల్ నాగుల్‌పాషా, వడ్లమూడి మధు, ఎస్‌డి.పాషా, బాబు పాల్గొన్నారు.

# పొంగులేటిని కలిసిన మద్యం వ్యాపారి దగ్గుల

## స్థానిక సంస్థలో పట్టుసాధించడం కోసం ఏడాది ముందు నుండే రిహార్సల్

*తల్లాడ, జులై 23, ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికలపై పట్టు సాధించడం కోసం మద్యం వ్యాపారులు ఇప్పట్నుండే వ్యూహాలు రూపొందించుకుంటున్నారు. తల్లాడకు చెందిన కాంగ్రెస్ ప్రముఖుడు, ఎంపిటిసి అయిన దగ్గుల రఘుపతిరెడ్డి కుమారుడు మద్యం వ్యాపారి అయిన శ్రీనివాసరెడ్డి మరో మద్యం వ్యాపారితో కలిసి మాజీ ఎంపి, కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలవడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా మొన్నటి వరకు శ్రీనివాసరెడ్డి వ్యాపారాలపైనే దృష్టి సారించే వారు. ఆయన తండ్రి రఘు పతిరెడ్డి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌కు ముఖ్య అనుచరుడిగా ఉండగా తల్లాడ పట్టణంలో



రాజకీయంగా పట్టు ఉంది. ప్రస్తుతం పట్టు సాధించాలంటే ఆర్థిక బలం ఉంటే చాలు. అవన్ని ఆయనకు ఉన్నా గత పంచాయితీ ఎన్నికల్లో తల్లాడ మేజర్ పంచాయితీ జనరల్ మహిళకు రావడంతో రఘుపతిరెడ్డి కుటుంబం బరిలో దిగటం కోసం ప్రయత్నించి, ఆఖరి క్షణాల్లో విరమించుకున్నారు. దాదాపు స్థానిక సంస్థల ఎన్నికలకు ఏడాది కాలం ఉండగా ఇప్పట్నుండే పొంగులేటి ఆశీస్సుల కోసం శ్రీనివాసరెడ్డి ఇప్పట్నుండే పావులు కదుపుతున్నారు. మండలంలో కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు ఉండగా, గ్రూపులతో పాటు సరైన నాయకత్వం లేకపోవడంతో కొంత మేరకు వెనుకబడిపోయిందని చెప్పవచ్చు.

అయితే ఇటీవల కాలంలో కొంత మేరకు పరిణామాలు మారగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిపి, జట్పిటిసి, పంచాయతీకి తాము పోటీచేసి తమ అనుచరులను బరిలోకి దింపాలని కృతనిశ్చయాలతో ఉన్నట్లుఉ తెలిసింది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ నుండి మరో మద్యం వ్యాపారి అదే పోరులో ఉండగా ఆయన ఇప్పట్నుండే కాంట్రాక్టు పనులు చేసుకుంటూ ఇదే రిజర్వేషన్ నుండి పంచాయికి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

ఏది ఏమైనా ఏడాది కాలం ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ నాయకులు ఇప్పట్నుంచే ప్రయత్నాలు చేస్తున్నారంటే రాబోయే కాలంలో ఎన్నికలు ఎంత కాస్లీగా మారుతాయో వేచి చూడాల్సి ఉంది.

## పోడుసాగులో ఉన్న పేదలందరికీ హక్కు పత్రాలివ్వాలి



*పెనుబల్లి, జులై 23, ప్రభాతవార్త*

పోడు సాగులో ఉన్న పేదలందరికీ హక్కు పత్రాలివ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని పార్ధసారథిపురం గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో పోడు సాగుదారులతో చిమట విశ్వనాధం అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు, ఇతర పేదలు ఎన్నో ఏళ్ళుగా పోడు కొట్టి సాగు చేస్తున్న వారికి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎన్నో రకాల పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా కేసీఆర్ ప్రభుత్వం సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇస్తామని మాట ఇచ్చి కొద్ది మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరైంది కాదన్నారు. గిరిజనులు సాగులో ఉన్న పోడు భూములకు ఐటిడిఏ ద్వారా బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు, కువ్వారపు లక్ష్మణరావు, కుంజా రాములు, పదం వెంకటేశ్వరరావు, సున్నం నాగేశ్వరరావు, బిక్షం, రమాదేవి, పోతమ్మ, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు



*పెనుబల్లి, జులై 23, ప్రభాతవార్త*

దివ్యాంగుల పెన్షన్ రూ. 3,016/-ల నుండి రూ. 4,016/-లకు ఇటీవల పెంచి జులై నెల నుండి పెరిగిన మొత్తం లబ్దిదారులకు ఇచ్చేందుకు జీఓ విడుదల చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం దివ్యాంగులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*తల్లాడ, జులై 23, ప్రభాతవార్త*



తల్లాడ లయన్స్ క్లబ్, సిటీ నర్సింగ్ హోమ్ ఖమ్మం ఆధ్వర్యంలో ఆదివారం బాల భారతి విద్యాలయం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు డిఎస్ఎల్. ఆనంద్, డి. లలిత పాల్గొని పరిసర గ్రామాల నుండి వచ్చిన 200 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పొందారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కర్నాటి లక్ష్మారెడ్డి, దారా శ్రీనివాసరావు, మిట్టపల్లి నరసింహారావు, జడ్‌సి నగేష్, కల్లూరు ఎలెక్ట్ సెక్రటరి నంబూరు కనకదుర్గా ప్రసాద్, ఎలెక్ట్ ట్రెజరర్ బెల్లంకొండ ఆంజనేయులు, బాల భారతి కన్సల్టెంట్ లయన్స్ క్లబ్ జిఎంటి కోటగిరి ప్రవీణ్, పులబాల వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి పాలనలో రక్షణ లేకుండా పోయింది

*తల్లాడ, జులై 23, ప్రభాతవార్త*

బిజేపి పాలనలో రక్షణ లేకుండా పోయిందని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా అన్నారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో మణిపూర్ మరణకాండకు నిరసనగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల మహిళలపై సామూహిక అత్యాచారం జరిపి, ముగ్గురు మహిళలను హత్య చేసిన కిరాతక అనాగరికతకు ప్రధాని మోడి, హోం మంత్రి అమిత్‌షా, మణిపూర్ ముఖ్యమంత్రి బిరన్‌సింగ్ నైతిక బాధ్యత వహించాలన్నారు. హత్యలు, అత్యాచారాలు, దోపిడికి, మానభంగాలకు, లూటీలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాకేత్ అనిల్, ఇసాక్, రాజేష్ కుమారి, నతానియేలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన సంభాని

*సత్తుపల్లి, జూలై 23, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలో 22న జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీలో ప్రమాద వశాత్తు విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌కు గురైన కాంగ్రెస్ కార్యకర్త మహ్మద్‌పాషాను టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆదివారం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హహ్మద్‌పాషాను పరామర్శించి చరవాణి ద్వారా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌ను కోరారు. సంభాని వెంట సత్తుపల్లి పట్టణ, కాంగ్రెస్ అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్‌రాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, స్టేట్ ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద బోయిన దుర్గా ప్రసాద్, జొన్నలగడ్డ శ్రీను, బాబురావు తదితరులున్నారు.




## గ్రామపంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించాలి



*కల్లూరు, జులై 23, ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికులను క్రమబద్ధీకరించాలని మండల పరిధిలోని సుమారుగా 180 మంది నిరవధిక సమ్మె చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం గం. 5.00ల వరకు దీక్ష శిబిరంలో కూర్చొని రోజు వారి నిరసన కార్యక్రమాలతో సమ్మె చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పంచాయితీ కార్మికులుగా సమ్మె చేస్తున్న చాలీచాలని వేతనాలతో కుటుంబాలను కొనసాగిస్తున్నామని, కనీస వేతనం అమలుచేయాలని, క్రమబద్ధీకరించాలని, వారికి తగిన భీమా సౌకర్యం, ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జేఏసి ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి గాను రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు సంఘీభావం వ్యక్తం చేస్తూ మద్దతుగా నిలిచాయి. వారి సమ్మెకు మద్దతుగా వారి సమస్యలను, డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల వారు ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఊడల కృష్ణ, రాజశేఖర్, రామాంజనేయులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలం మృతి పట్ల ఎమ్మెల్యే సండ్ర సంతాపం



*కల్లూరు, జులై 23, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణం, శాంతినగర్‌కు చెందిన మల్లాది గోపాలం (75) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గోపాలం భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, వసుమతి చంద్రరావు, జట్పి కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, నాయకులు బొప్పన రామారావు, సయ్యద్ అలీ, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి స్వరూప రమేష్, మాజీ ఎంపిటిసి ఖమ్మంపాటి పుల్లారావు, పాస్టర్ జి. జీవన్‌కుమార్, నాయకులు తదితరులు నివాళులర్పించారు.



# అధిక వర్షాలు... పైర్లలో సస్యరక్షణ

### వరి సాగు గణనీయంగా పెరిగే అవకాశం

### కామేపల్లిలో మండలంలో 5760 ఎకరాల్లో సాగు

**కామేపల్లి, జూలై 23 ప్రభాతవార్త :**

భారీ వర్షాలు కురియడంతో రైతుల్లో పంటలపై ఆశలు చిగురిస్తున్నాయి. దీంతో వరి సాగు గణనీయంగా పెరిగే అవకాశంఉంది. ఖమ్మం జిల్లాలో 2.80 లక్షల ఎకరాల్లో, కామేపల్లిలో మండలంలో 5760 ఎకరాల్లో సాగు అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు అంచనావేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే లక్ష ఎకరాలలో వరినార్లు పోయగా, మరో 1.50 లక్షల ఎకరాలలో నేరుగా వెదజల్లే పద్ధతిలో సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. మొత్తంగా జిల్లాలో 2.80 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాగా ఏజెన్సీ మండలం కామేపల్లిలో గత ఏడాది5560 ఎకరాలలో వరి పంట సాగు చేయగా ఈ ఏడాది 5760 ఎకరాల్లో సాగు చేయనున్నారు. జిల్లాలో జూలై మాసంలో సాధారణ వర్షపాతం ఇప్పటి వరకు 177.1మిల్లి మీటర్లు ఉండగా, ప్రస్తుతం 198.9మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో గత 4రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కొన్ని ప్రాంతాలలో సాగుచేసిన పంటల్లో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశముంది. ఈ నేపథ్యంలో తీసుకోవాల్సిన యాజమాన్య, సస్యరక్షణ చర్యలను కామేపల్లి మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి ఆదివారం వివరించారు. పత్తి అధిక వర్షాలకు పత్తిలో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాలి. వీలైనంత త్వరగా భూమిలో తేమను తగ్గించడానికి అంతర కృషి చేయాలి. దీని ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు సాధారణ స్థాయికి చేరుకుంటాయి. వర్షాలను ఆసరా చేసుకుని ఎకరానికి 25కిలోల యూరియా 10కిలోల పోటాష్ ఎరువులను మొక్కకు 5-7సెంటి మీటర్లు దూరంలో వేసుకోవాలి.

పత్తిలో: ప్రస్తుతం పడుతున్న వర్షాలకు అంతర సేద్యం కాకపోతే 20-25రోజుల దశలో క్విజ్‌లో పాప్ ఇథైల్ 400మిల్లి లీటర్లు + పైరిథియోబాక్ సోడియం 250మిల్లి లీటర్లు ఎకరానికి పిచికారి చేయడం, నివారించుకోవచ్చు. ద్వారా గడ్డి జాతి, వెడల్పాటి కలుపును అధిక వర్షాలకు నల్ల నేలల్లో తెగులు ఆశించే అవకాశమున్నందున గమనించినట్లయితే కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రాములు ఈఏరా కార్బన్ డాజిమ్ 1గ్రాము లీటరు నిటికి కలిపి మొక్క మొదళ్ళలో తడపాలి. అధిక వర్షాలకు లేత పసుపు రంగుకి మారిన మొక్కలకు పోషకాలను ఆకుల ద్వారా 5-10గ్రాముల లీటరు నీటికి మొక్క వయస్సును బట్టి పోటిషియం నైట్రేట్ పిచికారి చేసినట్లయితే మొక్కలు సాధారణ స్థాయికి చేరుకుంటాయి.

– మొక్కజోన్న.... మొక్కజాన్న అధిక తేమను తట్టుకోలేదు. కాబట్టి చేనులో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపించి, అంతర కృషి చేయడం ద్వారా మొక్కలు సాధారణ స్థాయికి చేరుకునే అవకాశముంది. మొక్కజొన్నకు 25కిలోల నత్రజని 10 కిలోల పోటాషన ఇచ్చే ఎరువులను వేసుకోవాలి. మోకాలు ఎత్తు దశలో ఉన్న మొక్కజొన్నలో కాండం తొలిచే పురుగు గమనించినట్లయితే కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి 3కిలోలు సుడిలో వేసుకోవాలి. కత్తెర పురుగు గమనించినట్లయితే నివారణకు గాను క్లోరాంట్రానిలిప్రోల్ 0.4మిల్లి లీటర్ లేదా ఇమామెక్టివ్ టెంబోయెట్ ఏ.4గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్క సుడిలో పిచికారి చేసుకోవాలి.

– అపరాలు... పెసర, మినుములో నిల్చిన నీటిని సాధ్యమైనంత త్వరగా తొలగించాలి. అధిక వర్షాలకు నీరసించిన పెసర, మినుము పైర్లలో పోటాషియం నైట్రేట్ (13.0.45, 19-19619 మొక్క వయస్సును బట్టి 510గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే మొక్కలు సాధన స్థితికి చేరుకుంటాయి. ప్రస్తుతం వర్షాలకు అంతర్ కృషి సాధ్యం కానీ పరిస్థితులలో పైరు 20రోజుల దశలో వెడల్పాటి కలుపు నివారణకు ఇమాజితఫిర్ 300మిల్లి లీటరు ఎకరానికి లేదా గడ్డి జాతి కలుపు నివారణకు ఎకరానికి క్విజాలోపాప్ ఇథైల్ 400మిల్లి లీటర్ పిచికారి చేసి కలుపు నివారించుకోవాలి. పెసర, మినుములో ప్రస్తుత వర్షాలకు లద్దె పురుగు పెరిగే అవకాశమున్నందున, గమనించినట్లయితే నివారణకు గాను మెనోక్రోటోఫాస్ 1.6మిల్లి లీటరు లేదా క్లోరోపైరిపాస్ 2.5మిల్లి లీటర్ లేదా నోవాల్యూరాన్ 1మిల్లి లీటరు లేదా ధయోడికార్బ్ 1గ్రామలీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. వర్షాలకు ఆకుమచ్చ తెగులు ఆశించే అవకాశమున్నందున, గమనించినట్లయితే నివారణకు గాను కాఫర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రాములు లేదా కార్బండాజిమ్ 1గ్రాము మాంకోజెబ్ 2.5గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

– కంది..కందిలో అదిక వర్షాలకు పైటోప్తారా ఎండు తెగులు ఆశించే అవకామున్నందున గమనించినట్లయితే నివారణకు మాంకోజెబ్ 3గ్రాములు లేదా మెటలాక్సిల్ 2.0గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. లేదా తెగులు సోకినా మొక్కలు వాటి చుట్టూ మొక్కలు తడిచేలా పోయాలి.

మిరప.... అధిక వర్షాలకు మిరప నారుమడిలో నీరు నిలవకుండా చూసుకోవాలి. అధిక వర్షాలకు నారుకుళ్ళు ఆశించినట్లయితే కాఫర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రాములు లేదా రిడోమిల్ ఎంజెడ్ 2.5గ్రాము లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2-3సార్లు నారు మడిని తడపాలి.

– వరి.. ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాలకు నీటి వనరుల ఆధారంగా ప్రస్తుతం నార్లుపోయని పరిస్థితిలో స్వల్ప కాలిక రకాలు (120 125రోజుల రకాలు) ఎంచుకొని నేరుగా వేదజల్లే పద్ధతి లేదా డ్రమ్ సీడర్ ద్వారా విత్తుకున్నట్లయితేతక్కువ ఖర్చుతోవరినిసాగు చేసుకోవచ్చునన్నారు.

# వరికోత యంత్రాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ముదిగొండ, జూలై 23, ప్రభాతవార్త :**



రైతులు అందరూ వరికోత సమయంలో వరికోత యంత్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎందుకనగా వరికోత సమయంలో యంత్రాల ద్వారా వరికోత చేపట్టినప్పుడు రబి సమయంలో వరికోత యంత్రాలలో లోపాలు ఉండటం వలన వడ్లు రాలి ఇటీవల కురిసిన వర్షాలకు వడ్లు చల్లకుండానే వరి పొలాలు వడ్లు చల్లిన వారి నారు మట్లను తలపిస్తున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. వడ్లు చల్లకుండా వరి పొలాలలో వరి నారుమల్లు ఏలా తయారు అయ్యాయని అధికారులు విచరాణ చేపట్టగా అసలు నిజం బట్టబయలైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న రైతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు. ఖరీప్, రబీకి కలిపి ఒక్క ఎకరానికి 3బస్తాలు నుండి 4బస్తాలు పైకే వడ్లు నేలపాలు అయ్యి ఉంటాయని తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.

# ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహంలో పిచ్చి మొక్కల నివారణకు కలుపు మందు స్ప్రే



**కామేపల్లి, జూలై 23 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ ఎస్సి బాలుర వసతిగృహం ఆవరణలో పెరిగిఉన్న పిచ్చి మొక్కల నివారణకు

సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో మందును ఆదివారం స్ప్రే చేశారు. అదే విధంగా గ్రామంలో రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలలో పిచ్చి మొక్కల నివారణకు మందును పిచికరి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఇటీవల ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. స్థానికులు అందరూ పరిసరాలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి పిచ్చి మొక్కలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిచ్చి మొక్కలు కారణంగా దోమలు, ఈగలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. వీలైనంత మేరకు పచ్చదనం పరిశుభ్రతలో ప్రజలందరూ భాగస్వామ్యం వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కంఠమహేశ్వరస్వామి కళ్యాణ వేడుకలు



**కామేపల్లి, జూలై 23 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ముచ్చర్లలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి కళ్యాణ వేడుకలను కన్నుల పండుగగా ఆదివారం నిర్వహించారు. ఈ సంరధ్భంగా గ్రామంలో మేళతాళాల నడుమ మహిళలు, చిన్నారులు బోనాలతో బయలుదేరి స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దగౌడ గడేపల్లి నర్సయ్య, చిర్రా వెంకన్న, ఉమ్మగాని రాజాలు, శ్రీను, నాగేశ్వరరావు, గోపయ్య, రవి, పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




# బిఎస్‌పి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో



**నేలకొండపల్లి, జూలై 23 ప్రభాతవార్త:**

మణిపూర్ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, కామన్ సివిల్‌కోడ్‌ను ఉపసంహరించుకోవాలని, న్యాయమైన గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఆదివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి పాలేరు నియోజకవర్గం ఇంఛార్జ్ డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మణిపూర్ ఘటన చాలా బాధాకరమని, హేయమైనదని ఆయన అన్నారు. ఇందుకు కారణమైన వారిని శిక్షించాలని ఆయన డిమాండ్ చేసారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిభిరాన్ని ఆయన సందర్శించి తమ మద్దతును సంఘీబావంను తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లాఅధ్యక్షుడు పిసి వీరస్వామి, మండల కమిటీ అధ్యక్షుడు వి.రమేష్, నాయకులు బి.పటేల్, నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కులస్తుల ఆధ్వర్యంలో గంగమ్మతల్లి జాతర



**నేలకొండపల్లి, జూలై 23 ప్రభాతవార్త:**

నేలకొండపలి గ్రామం నందు ఆదివారం యాదవ కులస్తులు గంగమ్మతల్లి జాతర ఘనంగా నిర్వహించారు. గంగమ్మతల్లి దేవాలయం నిర్మించి నాలుగేళ్ళు పూర్తి అవ్వటం, వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ వారు గ్రామ వీధుల నుండి గంగమ్మతల్లి గుడి వరకు ప్రదర్శనగా బయలుదేరి వెళ్ళారు. అనంతరం గంగమ్మతల్లికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మల దగ్ధం



**నేలకొండపల్లి, జూలై 23 ప్రభాతవార్త:**

మణిపూర్ మారణకాండను తక్షణమే నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టాలని, అకృత్యాలకు, హింసాకాండకు బాధ్యులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పివోడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఆదివారం కొరట్లగూడెం గ్రామం నందు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్రమోడి, మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్‌ల దిష్టిబొమ్మలను వారు దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో పివోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి జాన్సీలక్ష్మీ, పివైఎల్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు, నాయకులు ఏసుమణి, కమలమ్మ, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.


# ఖమ్మం లకారంలో మరో అద్భుతం

**-వర్షపు నీరు, మురుగుకు శాశ్వత పరిష్కారం**

**-మంత్రి పువ్వాడ ప్రత్యేక చొరవతో రూ.10కోట్లు మంజూరు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగర ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం లకారం ట్యాంక్ బండ్‌లో మారో అద్భుతం ఆవిష్కరణ కాబోతుంది. రెండు లకారం ట్యాంక్ బండ్‌ల మధ్య ఉన్న మురుగు కాల్వను శుభ్రం చేసి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా మురుగు తొలగించి నగర ప్రజలను ఆహ్లాదం, ఆరోగ్యం కోసం సుదరీకరణ పనులు చేపట్టారు. దీర్ఘకాలంగా నగర ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు మంత్రి పువ్వాడ కార్యాచరణ చేపట్టారు. వర్షం నీరుతో నిండి మురుగుగా ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడిన ప్రజల కష్టాలను శాశ్వతంగా పారదొలాలని సంకల్పించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో ఈ సమస్యను పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి మంత్రి కేటీఆర్ అందుకు అవసరం అయ్యే రూ.10కోట్ల నిధులు మంజూరు చేశారు. ఆయా నిధులతో ఖమ్మం లకారం ట్యాంక్ బండ్, మిని లకారంల మధ్య మూరుగుకు శాశ్వతంగా చెక్ పెట్టనున్నారు. అందుకు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఖమ్మం వైరా రోడ్డు వద్ద గల నాగార్జున ఫంక్షన్ హాల్ నుండి చెరువు బజార్ మజీద్ వరకు రూ.10కోట్లతో దాదాపు 1.8 కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా మురుగు, వర్షపు నీరు వేరు వేరుగా వెళ్లేందుకు ఆయా కార్యక్రమాన్ని చేపట్టారు. అనేక సంవత్సరాల నుండి వర్షపు నీరు, మురుగు కలిసిపోయి నిల్వ ఉండడం వల్ల అత్యంత దుర్గంధ భరితంగా మారి ప్రజలు





అనారోగ్యం బారిన బడిన ఘటనలు అనేకం. దీనికి మంత్రి పువ్వాడ శాశ్వత పరిష్కారంగా అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ ద్వారా ఈ సమస్యలు చెక్ పెట్టనున్నారు. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా వేరు వేరుగా వెళ్లిన మురుగు ప్రకాష్ నగర్ వద్ద గల సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్(ఎస్‌టీపీ)కి వెళ్లి అక్కడ శుద్ధి చేయబడుతుంది. మరో పైప్ లైన్ ద్వారా వెళ్లిన వర్షపు నీరు నేరుగా మున్నేరులో కలువనున్నాయి. ఈ ప్రక్రియతో పొల్యూషన్ రహితంగా ఎక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వర్షపు నీరు, మురుగు నిల్వలు లేకుండా శుభ్రపడనున్నాయి. పైభాగంలో ప్రజలకు ఆహ్లాదం పంచే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఖమ్మం త్రీ టౌన్‌లో ఇప్పటికే అద్భుతంగా గోళ్ళపాడు ఛానల్‌పై తీర్చిదిద్దిన పార్కులు, ఓపెన్ జిమ్‌లు, ప్లాంటేషన్, వివిధ క్రీడలను ఇక్కడ కూడా ఏర్పాటు చేయనున్నారు. ఖమ్మం రెండు లకారం ట్యాంక్ బండ్ మధ్యలో కొనసాగుతున్న ఆయా డ్రైనేజ్ నిర్మాణ పనులను ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఖమ్మం నగర ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం మా బాధ్యత అని, దీర్ఘకాలికంగా అనేక రోగాలకు నెలవైన ఈ మురికి కూపం మారో మూడు నెలల కాలంలోనే అద్భుతంగా అభివృద్ధి చేసి సుందరీకరిస్తామని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. క్రీడా వసతులు, మినీ పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌వ చిన్న పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, పబ్లిక్ హెల్ ఈఈ రంజిత్, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, నాయకులు ఆళ్ళ అంజిరెడ్డి, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులు పోలీసులకు సహకరించాలి

**-మత్స్యకారుల చేపల వేట నిషేధం**

**-మండలంలో లోతట్టు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన డిఎస్పీ**

**-బూర్గంపహాడ్ సర్పంచ్ సిరిపురం స్వప్నకి డీఎస్పీ సూచనలు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా గత ఐదు, ఆరు రోజులుగా వర్షాలు, ఈ నేపథ్యంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కూడా అదే భారీగా కురుస్తున్న వర్షాల వరదలతో గోదావరిలో కలుస్తున్న వందల పిల్ల కాలువలు, పదుల సంఖ్యలో వాగులు, వంకలు ఈ క్రమంలో మత్స్యకారులు చేపల వేట చేస్తున్నారు. ఈ క్రమంలో బూర్గంపహాడ్ మండలంలోని మత్స్యకారులకు డీఎస్పీ వెంకటేష్ పలు సలహాలు, సూచనలు చేశారు. చేపల వేట నిషేధించడం జరిగిందని, దీనికి మత్స్యకారులు అందరూ సహకరించాలని, వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. గోదావరి, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి అని, చేపల వేటకు ఎవరు వెళ్లవద్దు అని, చేపలకు వెళ్లి కాస్తో, కూస్తో మధ్యం సేవించి తెప్పలు, పడవలు, నావలు నడిపేటప్పుడు ప్రమాదవశాత్తు వరద తగిలితే ఎంత పెద్ద గజ ఈతగాడు అయిన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని, వేటకు వెళ్లిన మీకోసం ఇంట్లో తల్లిదండ్రులు, అదేవిధంగా పెళ్ళాం, పిల్లలు ఎదురు చూస్తూ ఉంటారు అని, ఎదురు చూసే ఆ కళ్ళకు ఘోష తెప్పించవద్దు అని ఆయన వారికి క్లుప్తంగా వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా కూడా చేపల వేట నిషేదించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. జాలర్లు, మత్స్యకారులు చేపల వేటనీ నిషేధించడం జరిగింది అని, పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, వరదల అనంతరం ప్రతి ఒక్కరు చేపల వేటకు వెళ్లే ముందు స్థానిక ఎస్ఐకి సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల ప్రెసిడెంట్ గుండె నర్సింహారావు, ఉపాధ్యక్షులు ఏర్రయ్య, అనుబంధ సభ్యుడు గుండె వెంకన్న, వారి మత్స్యకార బృందం 60 మంది పాల్గొన్నారు.

**-బూర్గంపహాడ్ సర్పంచ్ సిరిపురం స్వప్నకి డీఎస్పీ సూచన**

బూర్గంపహాడ్ మండల కేంద్ర సమీపంలోని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న కిన్నెరసాని బ్రిడ్జి వద్ద గోదావరి, కిన్నెరసాని కలిసే ప్రదేశాన్ని పరిశీలించారు. బూర్గంపహాడ్ సర్పంచ్ సిరిపురం స్వప్నకి డీఎస్పీ పలు సూచనలు చేశారు. చేపల వేటకు ఎవరిని వెళ్లవద్దని, గోదావరిని వీక్షించేందు వచ్చే ప్రజలను ఎవరిని గోదావరి, కిన్నెరసాని ప్రాంతాలకు రానివద్దు అని, ప్రజలకు అందుబాటులో ఉండి అందరికీ సహకరించి గ్రామంలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని తెలిపారు. సర్పంచ్‌తో పాటు ఈఓ సమ్మయ్య, వార్డు మెంబర్ ధర్మయ్య, గ్రామప్రజలు ఉన్నారు. అనంతరం మండలంలో లోతట్టు ప్రాంతాలు అయిన బూర్గంపహాడ్, ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులో గల బ్రిడ్జి అదే విధంగా నాగినేని ప్రోలు, రెడ్డిపాలెంలోని గొమ్మూరు ఇసుక ర్యాంప్ వద్ద గోదావరి ప్రాంతం, సారపాక, ఇరవెండి, మోతె ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి అక్కడి ప్రజలకు, వారి సిబ్బందికి తగు, సలహాలు, సూచనలు చేశారు. పాల్వంచ సీఐ వినయ్‌కుమార్, స్థానిక ఎస్ఐ సంతోష్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**





మణుగూరు, ప్రభాతవార్త, జులై 23 : ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం గుట్టమల్లారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని రకాలుగా ఆర్యవైశ్యుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే ఆర్యవైశ్యుల సంక్షేమ భవనానికి రూ.1 కోటి నిధులు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. మొదటి విడత రూ.50లక్షల నిధులు మంజూరైనట్లు , మిగతా నిధులు త్వరలో మంజూరు అవుతాయని అన్నారు. తొలుత జిల్లా కేంద్రంలో ఆర్య వైశ్య మహాసభ భవన శాశ్వత నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దోసపాటి వెంకటేశ్వర్లరావు, కత్తి రాము, కోలేటి భవానీశంకర్, కొత్తగుండ్ల రామచందర్‌రావు, వందనపు సత్యనారాయణ, మహంకాళి గోపాలకృష్ణ, ఉడత నగేష్‌కుమార్, సముద్రాల అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లరావు, సత్యనారాయణ, రాధాకృష్ణ, నారాయణ, సుబ్రహ్మణ్యం, మస్తాన్‌రావు, స్వరాజ్యరావు, ప్రసాద్, నర్సింహారావు, బ్రహ్మయ్య, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



**-శ్రీవేద గాయత్రీ మాత ఆలయంలో ప్రభుత్వ విప్ రేగా ప్రత్యేక పూజలు**

మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీ పంచముఖ వేద గాయత్రీ మాత ఆలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దోసపాటి వెంకటేశ్వర్లరావు, కత్తి రాము, కోలేటి భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా అన్నదానం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దుర్గా స్వీట్స్, సహాయ ఫౌండేషన్ నిర్వాహకులు బిర్రు సుధాకర్ ఆధ్వర్యంలో కూనవరం రోడ్డులో ఉన్న సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో కేకు కటింగ్ చేసి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ



ఆశ్రయం పొందుతున్న 100 మంది విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంచి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిర్రు సుధాకర్, సరిత, సాకేత్, రామారావు, ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.